కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 31 జనవరి 2025
సంపుటి: 14, సంచిక: 302 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఫోన్ ట్యాపింగ్ నిందితులకు బెయిల్

**ఈ కేసులో టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు ఊరట**



**హైదరాబాద్ జనవరి 30 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరికి బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూ రు చేసింది. లక్ష ..మిగతా 2లో

## ఉరేసుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య



**అంబర్ పేట జనవరి 30 (నిఘా న్యూస్):** ఉరి వేసుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ అశోక్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దుర్గానగర్‌లో ..మిగతా 2లో

# జాతిపితకు నివాళి



**మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ నివాళి**

**హైదరాబాద్ జనవరి 30(నిఘా న్యూస్):** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు ..మిగతా 2లో

### రాజ్‌ఘాట్ వద్ద రాష్ట్రపతి, ప్రధాని పుష్పాంజలి

**న్యూఢిల్లీ, జనవరి 30(నిఘా న్యూస్):** జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళులర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశ వ్యాప్తంగా జాతిపితకు ..మిగతా 2లో



## అమెరికాలో విమానాన్ని ఢీ కొట్టిన సైనిక హెలికాప్టర్

**67 మంది మృతి**

- ల్యాండ్ అయ్యే సమయంలో ఢీ కొన్న హెలికాప్టర్
- నదిలో కుప్పకూలిన విమానం, హెలికాప్టర్
- ఏటీసీ సమాచారం ఇచ్చిన 30 సెకన్లలోనే ప్రమాదం
- మృతదేహాలను వెలికి తీస్తున్న సహాయక బృందాలు



2




## లాభాల బాటలోకి విశాఖ ఉక్కు

**కేంద్ర మంత్రి భరోసా**

- మూడు నెలల్లోపు సమస్యల పరిష్కారం
- జూన్ నెలలోగా మూడవ ఫర్నేస్ ప్రారంభం
- చంద్రబాబు చొరవతో ప్రత్యేక ప్యాకేజీ

**విశాఖ ఉక్కును సందర్శించిన కేంద్ర మంత్రి కుమారస్వామి**

**విశాఖపట్నం జనవరి 30 (నిఘా న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, ప్లాంట్‌ను పునరుద్ధరిస్తామని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రతినిధులతో కేంద్రమంత్రి కుమారస్వామి సమావేశం అయ్యారు. అధికారులు, కార్మిక ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమైన కుమారస్వామి, స్టీల్‌ప్లాంట్ ప్రత్యేక ప్యాకేజీ వినియోగంపై చర్చించారు. అనంతరం ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీలు భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులతో కలిసి కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలోకి తీసుకెళ్లేందుకే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు కేంద్రమంత్రి కుమారస్వామి తెలిపారు. కార్మికుల ..మిగతా 2లో

## శంకుస్థాపనకు సిద్ధమైన...

# ఉస్మానియా ఆసుపత్రి

### ఉస్మానియాలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు

- 27 ఎకరాల్లో రెండు వేల కోట్లతో ఆసుపత్రి నిర్మాణ పనులు
- 30 డిపార్టుమెంట్‌లు, రెండు వేల పడకలు
- అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం
- ఒకే చోట అన్ని రకాల డయాగ్నసిస్ సేవలు
- 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియం
- ఆధునిక టెక్నాలజీ కాలానికి అనుగుణంగా హెలిప్యాడ్
- నేడు ముఖ్యమంత్రి రేవంత్ భూమి పూజ



**హైదరాబాద్ జనవరి 30 (నిఘా న్యూస్):** హైదరాబాద్ గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో 27 ఎకరాల్లో దాదాపు 2వేల కోట్ల అంచనా వ్యయం తో ఈ కొత్త ఆస్పత్రి నిర్మాణం జరగనుంది. 30 డిపార్ట్‌మెంట్‌లు, 2వేల పడకలు, ఫిజియోథెరపీ, డెంటల్, కాలేజ్‌లు, హాస్టల్ వసతితో ఆసుపత్రి నిర్మాణం జరగనుంది. అడ్డంకులు దాటుకొని శంకుస్థాపనకు సిద్ధం అయింది ఉస్మానియా జనరల్ ఆసుపత్రి. రానున్న టెక్నాలజీ కాలానికి అనుగుణంగా హెలిప్యాడ్ వసతి,ఆసుపత్రి మురుగు నీరు శుద్ధి చేసేందుకు ప్లాంట్, విశాలమైన పార్కింగ్ ఫెసిలిటీ తో కొత్త ఆస్పత్రి అందుబాటులోకి రానుంది. శనివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ప్రతి డిపార్ట్‌మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులో ఉంటాయన్నారు. కిడ్నీ, లివర్, స్కిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల ..మిగతా 2లో



## నేటినుంచి... పార్లమెంట్ సమావేశాలు

- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- సమావేశాలపై అఖిలపక్ష నేతల భేటీ
- విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందజేత

**న్యూఢిల్లీ జనవరి 30 (నిఘా న్యూస్):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడిరచింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు ..మిగతా 2లో

## వాట్సప్ గవర్నెన్స్ సేవల నెంబర్

# 9552300009



**ఏపీలో వాట్సాప్ సేవలను ప్రారంభించిన మంత్రి లోకేశ్**

**అమరావతి జనవరి 30 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో వాట్సప్ సేవలను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఇక నుంచి ప్రభుత్వ ధృవ పత్రాలన్నీ వాట్సప్ ద్వారానే ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా వాట్సప్ సేవల కోసం నెంబర్‌ను విడుదల చేశారు మంత్రి లోకేష్. వాట్సప్ గవర్నెన్స్ కోసం నెంబర్ 9552300009ను అనౌన్స్ చేశారాయన. దేశంలోనే తొలిసారి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించనుంది ఏపీ సర్కార్. మొదటి విడతలో ..మిగతా 2లో

### జీహెచ్ఎంసీ సమావేశంలో...

## బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్టు

- ఒకరినొకరు తోసుకున్న కార్పొరేటర్లు
- బడ్జెట్‌ను అడ్డుకొని సమస్యలపై చర్చించాలని వాగ్వివాదం
- మేయర్ పోడియంపైకి ప్లకార్డులను విసిరిన కార్పొరేటర్లు



2



### 15 ప్రాజెక్టులకు...

## రూ. 44,776 కోట్ల పెట్టుబడులు

2

- 20వేల మందికి ఉపాధి లభించనున్నట్లు అంచనా
- చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ సమావేశం

## ఉపాధి పనుల్లో అపశృతి

- బండరాళ్లు పడి తల్లీ కూతుళ్ల మృతి
- ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి

2

# అమెరికాలో విమానాన్ని ఢీ కొట్టిన సైనిక హెలికాప్టర్

**వాషింగ్టన్ జనవరి 30(నిఘా న్యూస్):** అమెరికాలోని వాషింగ్టన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 64 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం మరో హెలికాప్టర్ పరస్పరం ఢీకొన్నాయి. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆ రెండూ పక్కనే ఉన్న పోటోమాక్ నదిలో కూలిపోయాయి. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, డ్రైవర్ల సాయంతో నదిలో గాలిస్తున్నారు. ఇప్పటివరకు 18 మంది మృతదేహాలను వెలికితీసినట్లు తెలుస్తోంది. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో భారీ శబ్దం వినిపించింది. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ వెల్లడిరచింది. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల కోసం నదిలో గాలింపు కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రాణ



నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్'లో స్పందించారు. ప్రమాదం నుంచి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం కాన్సాస్‌లోని విచిటా నుండి బయలుదేరింది. విమానం నదిలో కూలిపోయిన తర్వాత ప్రయాణికుల కోసం శోధిస్తున్నారు. ప్రమాదానికి కారణం అస్పష్టంగా ఉంది. ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయం నుండి విమాన సేవలు నిలిపివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, కేవలం 30 సెకన్లలోనే అంతా జరిగిపోయినట్లు సమాచారం.కాన్సాస్ నుంచి వచ్చిన ప్రయాణికుల విమానాన్ని ల్యాండిరగ్‌కు కొన్ని నిమిషాల ముందు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సంప్రదించారు. రీగన్ ఎయిర్‌పోర్టులో కొత్తగా ఏర్పాటు చేసిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలిపారు. దీంతో కొత్త రన్‌వేపై ప్రయాణికుల విమానం ల్యాండింగ్ కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది. సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్, హెలికాప్టర్‌కు సమాచారమిచ్చారు. విరీ ముందు విమానం వస్తోంది కన్పిస్తుందా అని అడిగారు. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో కాల్‌ను పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే ఆ రెండూ ఢీకొన్నట్లు శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో ప్రయాణికుల విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా ఆగిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయాయని తెలిసింది.ప్రమాదం కారణంగా విమానం ముక్కలై నదిలో పడిపోయింది. హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది. ఘటన సమయంలో విమానంలో 64 మంది, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారు. ఈ ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నామన్నారు. ఘటన జరిగిన గగనతలం ప్రపంచంలోనే అత్యంత నియంత్రణతో, నిరంతరం పర్యవేక్షణలో ఉండే ప్రాంతం. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం మూడు మైళ్ల దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.



# ఏపీలో పెరిగిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు

## రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద రద్దీ

**అమరావతి, జనవరి 30 (నిఘా న్యూస్):** రిజిస్ట్రేషన్ విలువల సవరణ జరగడంతో, ఏపీలో ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. దీంతో. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏపీలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద రద్దీ నెలకొంది. గుంటూరులో రాత్రయినా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది.మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలు సవరించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువల పెంపు, తగ్గింపు చేసే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఏడాది ఆగస్టు 1న, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ విలువలు, స్ట్రక్చర్ విలువలను సవరించాలి. కానీ వైకాపా ప్రభుత్వం ప్రత్యేక రివిజన్ పేరుతో విలువలను పెంచి ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపింది. వీటిపై సమీక్షించిన కూటమి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువలను సవరించాలని నిర్ణయించింది.

# వాట్సప్ గవర్నెన్స్ సేవల నెంబర్

# 9552300009

మొదటి పేజీ తరువాయి...

161 సేవలను వాట్సప్ ద్వారా అందించనున్నారు. ఈ తొలి విడతలో దేవాదాయ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలలోని సేవలు అందిస్తారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు 2024 అక్టోబరు 22న మెటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు ఇప్పుడు వాట్సప్ గవర్నెన్స్ తీసుకువస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. వేగంగా పౌర సేవలు అందించటం, పారదర్శకత, జవాబుదారీ తనంలో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేటివ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సప్ గవర్నెన్స్ పని చేస్తుంది. దేవాదాయ శాఖలోని ప్రముఖ దేవాలయాల్లో దర్శనాల టికెట్లు, గదుల బుకింగ్, డోనేషన్ల సేవల్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెవెన్యూ శాఖలో దరఖాస్తుల స్టేటస్ ల్యాండ్ రికార్డులు, ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్లను జారీ చేయనున్నారు. మున్సిపల్ శాఖలో ఆస్తిపన్ను చెల్లింపులు, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు జారీకి నిర్ణయించారు. ఇతర శాఖల్లో యుటిలిటీ బిల్లులు,



ఎలక్ట్రిసిటీ బిల్లులు తదితర సేవల్ని వాట్సప్ పేమెంట్ వ్యవస్థ ద్వారా చెల్లింపులు చేసేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సేవలు పొందాలనుకునే వారి కోసం ప్రభుత్వం ఒక నెంబర్ అనౌన్స్ చేసింది. 9552300009 ద్వారా వాట్సప్‌లో ప్రభుత్వ సేవలను పొందవచ్చునని మంత్రి లోకేష్ తెలిపారు.

# లాభాల బాటలోకి విశాఖ ఉక్కు

మొదటి పేజీ తరువాయి...

ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించమని, సమస్యలను 3 నెలల్లో కొలిక్కి తెస్తామని హామీ ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, జూన్‌లో మూడో ఫర్నేస్‌ను కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ దుస్థితి గురించి ఏపీ ఎంపీలు వివరించారని అన్నారు. కేంద్రమంత్రి అయ్యాక విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఎన్నో సమీక్షలు చేశానని తెలిపారు. 2030 లోపు దేశవ్యాప్తంగా 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ప్రపంచంలో ఉక్కు ఉత్పత్తిలో ప్రస్తుతం రెండోస్థానంలో ఉన్నామన్న కుమారస్వామి, విశాఖ ఉక్కు పరిశ్రమ సాధనకు సుమారు 30 మంది మరణించారని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రారంభంలో ఉత్పత్తి బాగా ఉండేదని పేర్కొన్నారు. 2013-14 వరకు విశాఖ ఉక్కు పరిశ్రమ పనితీరు బాగా ఉందని, 2013లో నవరత్న హోదా సాధించిందని తెలిపారు.విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.35 వేల కోట్ల అప్పు ఉంది: 2014-15లో విశాఖ ఉక్కు పరిశ్రమలో స్టీల్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించామని, ఉత్పత్తి పెంచాలని నిర్ణయించిన నాటి నుంచి నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు. 2021లో విశాఖ ఉక్కు పరిశ్రమలో పెట్టుబడుల ఉపసంహరణకు ప్రతిపాదించారని కుమారస్వామి తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, ప్లాంట్‌ను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.35 వేల కోట్ల అప్పు ఉందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు కృషి వల్లే స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు వివరించారు.దేశంలో స్టీల్ ఉత్పత్తి 300 మిలియన్ టన్నులకు తీసుకెళ్లాలనేది మోదీ లక్ష్యమని ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలోకి తీసుకెళ్లాలనే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, కుమారస్వామి కృషి వల్లే స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కార్మికులకు భరోసా కల్పించాలనే కుమారస్వామి వచ్చినట్లు తెలిపారు. వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ దుస్థితి గురించి ఏపీ ఎంపీలు వివరించారని అన్నారు. కేంద్రమంత్రి అయ్యాక విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఎన్నో సమీక్షలు చేశానని తెలిపారు.

2030లోపు దేశవ్యాప్తంగా 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ప్రపంచంలో ఉక్కు ఉత్పత్తిలో ప్రస్తుతం రెండోస్థానంలో ఉన్నామన్న కుమారస్వామి, విశాఖ ఉక్కు పరిశ్రమ సాధనకు సుమారు 30 మంది మరణించారని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రారంభంలో ఉత్పత్తి బాగా ఉండేదని పేర్కొన్నారు. 2013-14 వరకు విశాఖ ఉక్కు పరిశ్రమ పనితీరు బాగా ఉందని, 2013లో నవరత్న హోదా సాధించిందని తెలిపారు.

2014-15లో విశాఖ ఉక్కు పరిశ్రమలో స్టీల్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించామని, ఉత్పత్తి పెంచాలని నిర్ణయించిన నాటి నుంచి నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు. 2021లో విశాఖ ఉక్కు పరిశ్రమలో పెట్టుబడుల ఉపసంహరణకు ప్రతిపాదించారని కుమారస్వామి తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, ప్లాంట్‌ను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.35 వేల కోట్ల అప్పు ఉందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు కృషి వల్లే స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు వివరించారు.

లాభాల బాటలోకి తీసుకెళ్లాలనే ప్రత్యేక ప్యాకేజీ: దేశంలో స్టీల్ ఉత్పత్తి 300 మిలియన్ టన్నులకు తీసుకెళ్లాలనేది మోదీ లక్ష్యమని ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలోకి తీసుకెళ్లాలనే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, కుమారస్వామి కృషి వల్లే స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కార్మికులకు భరోసా కల్పించాలనే కుమారస్వామి వచ్చినట్లు తెలిపారు.

# 15 ప్రాజెక్టులకు... రూ. 44,776 కోట్ల పెట్టుబడులు

**అమరావతి జనవరి 30(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం అమరావతిలో స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ 3వ సమావేశం జరుగుతోంది. ఈ భేటీలో ప్రధానంగా 15 ప్రాజెక్టులకు సంబందించి పెట్టుబడులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోనున్నారు. రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఈ సమావేశంలో ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 20 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకావముంది. గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఈ రోజు చర్చ జరిగింది. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చల ద్వారా సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సిఎం సిఎం చంద్రబాబు సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉందని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.





# జాతిపితకు నివాళి

మొదటి పేజీ తరువాయి...

నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు.

## మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం రేవంత్ నివాళి

మొదటి పేజీ తరువాయి...

బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపు ఘాట్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్థనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# ఉరేసుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి...

నివసించే ఏ. వెంకటేశ్వర్లు(42) 2007 బ్యాచ్ కానిస్టేబుల్. ప్రస్తుతం ఆయన మాదన్నపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో వెంకటేశ్వర్లు తన ఇంట్లో ఫ్యాన్‌కి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంకటేశ్వర్లు ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమని తెలిసింది. మృతుడికి స్వస్థలం సూర్యాపేట. ఆయనకు భార్య ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అంబర్ పేట పోలీసులు ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసును ఎస్సై విజయ్ దర్యాప్తు చేస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు బెయిల్

మొదటి పేజీ తరువాయి...

రూపాయలతో కూడిన రెండు షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు పాత్ర ఉందని దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు ఇద్దరు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరికీ బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఈ కేసులో ఇంకా విచారణ సాగుతోందని, ఎక్కడా సాక్షులను ప్రభావితం చేయవద్దని, దర్యాప్తు అధికారులను కూడా ప్రభావితం చేసేలా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. విదేశాలకు పారిపోయేందుకు అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించడంతో వారి వ్యక్తిగతమైన పాస్టపోర్టులను సమర్పించాలని ఆదేశించింది. పోలీసులు ఎప్పుడు పిలిచినా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని భుజంగరావు, రాధాకిషన్‌రావుకు ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే అనారోగ్య కారణాలతో రాధాకిషన్‌రావు ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ప్రస్తుతం హైకోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో భుజంగరావు రేపు (శనివారం) ఉదయం బెయిల్‌పై విడుదలయ్యే అవకాశం ఉంది.

## జీహెచ్ఎంసీ సమావేశంలో...

# బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్టు

**హైదరాబాద్ జనవరి 30(నిఘా న్యూస్)** జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాసగా మారింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం ప్రారంభమైంది. అయితే సమావేశం మొదల్కెన వెంటనే గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా బడ్జెట్ ప్రవేశపెడుతామని మేయర్ చెప్పగా అందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ససేమిరా అన్నారు. ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాలని రెండు పార్టీల సభ్యులు పట్టుబట్టారు. ప్లకార్డులు పట్టుకుని మేయర్ పోడియం వద్దకు వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, బీఆర్ఎస్ సభ్యుల నుంచి ప్లకార్డులను లాక్కొని చించేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కార్పొరేటర్లు ఒకరినొకరు తోసేసుకున్నారు. సమావేశం మొదల్కెన ఐదు నిమిషాల్లోనే తీవ్ర గందరగోళం నెలకొనడంతో మార్షల్స్ కౌన్సిల్ మీటింగ్‌లోకి ప్రవేశించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఒకరినొకరు తోసుకోవడంతో పాటు దుర్భాషలాడుకున్నారు. మేయర్ పోడియంపై బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు విసిరారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అమలుకావడం లేదని, గ్రేటర్ హైదరాబాద్‌లో నిధులు ఎక్కడికక్కడ దుర్వినియోగం అవుతున్నాయని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగట్లేదని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్లకార్డులు పట్టుకుని కౌన్సిల్ మీటింగ్‌కు వచ్చారు. మేయర్ వద్దకు దూసుకెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ కార్పేరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్ వారిని అడ్డుకున్నారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేశారు. మరోవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటే అని అందుకే సమావేశం ముందుకు జరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని కమలం పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

# ఉపాధి పనుల్లో అపశృతి

## బండరాళ్లు పడి తల్లీ కూతుళ్ల మృతి

**సిద్దిపేట, జనవరి 30 (నిఘా న్యూస్):** ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళ్లు పడి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటన అక్కన్నపేట మండలంలో గురువారం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలోని గుట్ట వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న క్రమంలో బండరాళ్లు కూలి కందారపు సరోజన (50), తన కూతురు అన్నాజి మమత (35)లపై పడడంతో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందారు. ఐదుగురికి పలు గాయాలయ్యాయి. రోజువారీ గానే ఉపాధి హామీ పనులకు వెళ్లి పనులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కింద ఉన్న మట్టి కదిలి బండరాళ్లు మీద పడడంతో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారితో పాటు పనిచేస్తున్న ఐదుగురు కూలీలకు గాయాలు కావడంతో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఏసీపీ వాసాల సతీష్, సీఐ కొండ్ర శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్ ఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన ఇద్దరిని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న క్రమంలో పని ప్రదేశాన్ని ప్రమాద పరిస్థితుల్లో ఉందో లేదో అని గమనించకుండా ఫీల్ అసిస్టెంట్ వెంకటస్వామి పని చేయించడాన్ని స్థానికులు ఆయన పనితీరును తప్పు పట్టారు. ఉన్నతాధికారులు కూడా జరుగుతున్న పనిని పర్యవేక్షించకపోవడం వల్లనే ఈ ఘోర ప్రమాదానికి దారితీసిందని నాయకులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు ఉపాధి హామీ కూలీలు మరణించడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఘటనకు సంబంధించిన కారణాలపై జిల్లా కలెక్టర్ మను చౌదరితో మాట్లాడినట్టు వెల్లడించారు. ఉపాధి హామీలో ఇద్దరి మరణానికి కారణమైన ఘటనపై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించి తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. మరణించిన, గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా కల్పించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘటనపై కలెక్టర్ మను చౌదరితో చరవాణిలో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతి చెందిన ఇద్దరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## శంకుస్థాపనకు సిద్ధమైన...

# ఉస్మానియా ఆసుపత్రి

మొదటి పేజీ తరువాయి...

కోసం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం కొత్త ఉస్మానియాలో అందుబాటులోకి రానున్నాయి. పేషెంట్ల సౌకర్యార్థం అన్ని రకాల డయాగ్నసిస్ సేవలను ఒకే చోట అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఓపీ సేవలు అందించాలని పేషెంట్ల కోసం విశాలమైన వెయిటింగ్ హాల్స్, కనీసం రోజూ 3 వేల నుంచి 5 వేల మంది పేషెంట్లు వచ్చే అవకాశం ఉన్నందున, ఇందుకు అనుగుణంగా ఓపీ కౌంటర్ల నిర్మాణం జరగనుంది.ఓపీ కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడే ప్రసక్తే ఉండకుండా నిర్మాణం. కొత్త ఉస్మానియాలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు అందుబాటులోకి కోసం హాస్పిటల్ ఆవరణలోనే హాస్టల్స్‌ను నిర్మాణం. 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియం అందుబాటులోకి రానుంది.

## నేటినుంచి...

# పార్లమెంట్ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి...

సూచించగా 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి, తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదల్కె ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదల్కె, ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తరువాత రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

## గౌరిశెట్టిని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, జనవరి 30 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ స్థానిక పాత బస్టాండ్ సమీపంలో గల 6వ వార్డుకు చెందిన ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు గౌరిశెట్టి పురుషోత్తం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ పురుషోత్తం త్వరగా కోలుకొని సేవా కార్యక్రమాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం డైరెక్టర్లు కండె రమేష్, పల్లెర్ల చంద్రశేఖర్, వ్యామసాన్ని జనార్దన్ రావు, గోరంట్ల విజయ్, రవి కిరణ్, బోళ్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## తంటికొండ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**గోకవరం, జనవరి 30 (నిఘా న్యూస్):** గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వెండి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 4వ తేదీ నుండి ఏడో తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ కార్యక్రమాలకు జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రూకు జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహం నందు ఆయనకు ఆహ్వానం అందించారు. తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో దాసరి సీతారామకృష్ణ, మలిరెడ్డి వెంకట శ్రీధర్, చింతల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గంటలామ్మ వారి అన్న సమారాధనకు లక్షా 25 వేల విరాళం



**గోకవరం, జనవరి 30 (నిఘా న్యూస్):** ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన ధ్యేయమని, అందుకోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. కోరుకొండ గ్రామంలోని శ్రీ గంటాలమ్మ అమ్మవారి ఆలయంలో వద్ద గురువారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఆయనకు హారతులు పట్టి, పూలమాలలు, బాణసంచ కాల్పులతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు. శ్రీ గంటలామ్మ అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు మొదట 25 వేలు రూపాయలు విరాళం ఇచ్చారు. గురువారం మరో లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. మొత్తం లక్ష 25 వేల రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం అన్న సమాధాన కార్యక్రమం పాల్గొని, భక్తులకు వడ్డించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, బత్తుల నానాజీ, ఉంగరాల ఆదివిష్ణు, మణిరత్నం, పద్దరాజు, ఆలయ కమిటీ సభ్యులు యువత, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.పాపారావు



**శంషాబాద్ జనవరి 30 (నిఘా న్యూస్):** పర్యవేక్షణలో భాగంగా జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లతతో కలిసి ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వివిధ వైద్య విభాగాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలను, ప్రసూతి వైద్య విభాగాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ప్రసవాల సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది ఉన్నారు.

# బిఆర్ఎస్ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

### పట్టణ కాంగ్రెస్ నాయకులు రెడ్డెబోయిన శంకర్



**డోర్నకల్, జనవరి 30 (నిఘా న్యూస్):** ప్రజా పాలన రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమని పట్టణ కాంగ్రెస్ నాయకులు రెడ్డెబోయిన శంకర్ అన్నారు గురువారం మున్సిపల్ కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి కూడా తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామసభల ద్వారా తెల్ల రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడం జరిగిందని. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు 5 లక్షలతో నిర్మించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని. రైతు భరోసా ఎకరానికి 12 వేలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ భూమిలేని నిరుపేదలకు 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని పాలనను చూసి ఓర్వలేక పిచ్చి ఆలోచనలతో బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి ఎలాంటి అభివృద్ధి చేస్తా లేదని ఆరోపణలు చేయటం సరికాదని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి వెళ్లి తిరగండి అభివృద్ధి కనిపిస్తుంది. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుస్తుంది ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ గెలిచిన నెల రోజులలో ప్రతి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మించడం జరిగిందని. గ్రామాలలో సోలార్ విద్యుత్ దీపాలు గురుకుల పాఠశాల అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే. మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్ గృహజ్యోతి ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అతికొద్ది కాలంలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించటం జరిగిందని అన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్ముని వర్ధంతి వేడుకలు

### గాంధీజీ స్ఫూర్తితో 15 మందికి 25 వేల వడ్డీ లేని రుణాలు అందజేసిన సత్యనారాయణ



**జగ్గంపేట, జనవరి 30 (నిఘా న్యూస్):** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్ జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు ముఖ్య అతిథులుగా హాజరై గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం అహింస ఆయుధాలుగా దేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ మనకు దూరమై 78 సంవత్సరాలు గడుస్తున్న ఆయన స్ఫూర్తితో భారత దేశ ప్రజలందరూ జీవిస్తున్నారని గురువారం ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వర్గీయ మాజేటి రమాదేవి జ్ఞాపకార్థం వారి భర్త సత్యనారాయణ 15 మంది పేద ఆర్యవైశ్యులకు వడ్డీ లేని రుణం 25 వేల రూపాయలు చొప్పున అందించడం జరిగిందని వీరందరికీ జీవనోపాధికి 25 వేల ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త భైరవకృష్ణ, దారా శ్రీనివాస్, బొండా నూక రాజు, బొండాడ జగన్, మామిడిపాక సతీష్, కంచర్ల బాబు, బొండ అయ్యప్ప, మానేపల్లి రామానుజ, వి.గణేష్, పొట్టి రాజేష్, కొత్త శ్రీరామకృష్ణ, ఎస్ వెంకన్న బాబు, మతంశెట్టి నారాయణ లావణ్య, నిట్టల శ్రీనివాస్ నాగలక్ష్మి, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# గ్యారెంటీలు, డిక్లరేషన్లతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

### బడంగ్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి



**బాలాపూర్, జనవరి 30 (నిఘా న్యూస్):** ఆరు గ్యారెంటీలు, బీసీ మైనార్టీ డిక్లరేషన్లు పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన 420 హామీలను తుంగలో తొక్కిందని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి మండిపడ్డారు. గురువారం మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చేలా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల మహిళలకు 2500, కల్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం, వృద్ధులకు 4వేలు పింఛను, యువతకు రెండు లక్షల ఉద్యోగాలు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ వంటి వాగ్దానాలు ఇచ్చి నేటికీ 420 రోజులైనా ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు. 420 రోజులు పూర్తి చేసుకున్నా ఇచ్చిన 420 హామీలకు పాతరేసి డైవర్షన్ పాలిటిక్స్ తో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. దేశానికి వెన్నుముకైన రైతుకు తెలంగాణలో రేవంత్ సర్కారు వెన్నుపోట్లు పొడుస్తుందని అన్నారు. రైతు భరోసా 15 వేలకు పెంచి ఇస్తామని, వరికి 500 బోనస్, రెండు లక్షలవరకు రుణమాఫీ అనిచెప్పి కొద్ది మందికి రుణమాఫీ చేసిందని మండిపడ్డారు. రైతు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికి పైగా రైతులు బలవన్మరణాలు పాల్పడ్డారని దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నేతల వినతి పత్రం

### హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతున్న ప్రభుత్వం



**డోర్నకల్, జనవరి 30 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్ ఎంపీపీ బాలు నాయక్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రం లోని గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కలిసి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలం గడుపుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించకుండా మోసం చేస్తున్నారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతు భరోసా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతు భరోసా అందించకుండా కాలం వెళ్లి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మరని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తామని అధికారులతో హడావుడి చేయిస్తున్నారని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని, నేటి వరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక్క అభివృద్ధి కూడా చెయ్యని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని బాలు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో చే రెడ్డి బిక్షంరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ వెంకట్ రెడ్డి తెల బండ తండా సర్పంచ్ గుగులోత్ శ్రీనివాస్ సొసైటీ డైరెక్టర్ షేక్ సుభాన్ తేజావత్ రమేష్ రాంబద్రం మియా యశోధర్ జైన్ పోటు జనార్ధన్ శరత్ కొత్త వీరన్న గౌస్ బ్రోజ్ పండగ ఉపేందర్ శ్రీనివాస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర మరువలేనిది



### మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదీని రెడ్డి

**పెబ్బేరు, జనవరి 30 (నిఘా న్యూస్):** గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర మరువలేనిదని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదీని రెడ్డి మాట్లాడుతూ అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయులు గాంధీజీ అని ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గంధం రాజశేఖర్, యుగంధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, రైతు కిసాన్ సెల్ జగదీశ్వర్ రెడ్డి, వెంకట, సత్యనారాయణ, బూరమోని రాములు యాదవ్, షకిల్, మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, రామన్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు, సర్వేష్, కురుమూర్తి, వెంకటన్న గౌడ్, వినయ్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేటలో గాంధీ విగ్రహానికి నివాళులు



**అంబర్ పేట, జనవరి 30 (నిఘా న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అంబర్ పేటలోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట నియోజవర్గం ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రాంచందర్ గుప్త, అధ్యక్షుడు కొర్తివాడ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి బొందుగుల శ్రీనివాస్, అదనపు కోశాధికారి విశ్వనాధుల వెంకటేష్, అల్లాడి సుధాకర్, కొలుపూరి సుధాకర్,జూలూరు తిరుపతి గుప్తా,గుండా నాగేశ్వరరావు, కొమ్మ వీరేశం తదితరులు పాల్గొని జాతిపిత విగ్రహానికి నివాళులర్పించారు.

## మహాత్ముని సేవలు చిరస్మరణీయం

### మల్లాపూర్ లో ఘనంగా గాంధీ వర్ధంతి



**మల్లాపూర్, జనవరి 30 (నిఘా న్యూస్):** మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని మల్లాపూర్ లో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చునని నిరూపించిన మార్గదర్శి అని ఆయన సేవలు స్మరించుకున్నారు. గాంధీజీ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పోరాట యోధుడుగా కొనియాడుతూ యువతీయువకులు ఆయన ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ముసలి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జోస్, మల్లాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదల మనోహర్ రఫిక్ రఘు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.


## మినిస్టర్ క్వార్టర్స్ లో గాంధీ వర్ధంతి వేడుకలు

### హాజరైన మంత్రులు కాంగ్రెస్ నేతలు



**హైదరాబాద్, జనవరి 30 (నిఘా న్యూస్):** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మినిస్టర్ క్వాటర్స్ లో గురువారం మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ లతో కలిసి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముని ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో అంతా నడవాలని అన్నారు. అహింసే ఆయుధంగా గాంధీజీ తెల్లదొరలను దేశం నుంచి వెళ్లగొట్టారని, గాంధీజీ కన్న కలలను సాకారం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**ఉప్పల్, జనవరి 30 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంగపల్లి అభిలాష్ రూ.60 వేలు,రవి శంకర్ రూ.60,వేలు నిశిత రూ.60,వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, గడ్డం యాదగిరి, నెమలి అనిల్ కుమార్, ఉదయ్ కిరణ్, ప్రశాంత్ రెడ్డి, అమర్, సత్యం, రాఘవేందర్, సాకేత్ రఘు, కిషోర్, చోటు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని అంబర్ పేటలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్పొరేటర్లు విజయకుమార్ గౌడ్, పద్మ తదితరులు.

*–అంబర్ పేట, జనవరి 30 (నిఘా న్యూస్):*



హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఎ.యశ్వంత్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం అంబర్ పేట పటేల్ నగర్ చౌరస్తాలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, వారికి టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బిజెపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ నాయకులు నాగభూషణం చారి, బిక్షపతి, నరేష్ గౌడ్, వెంకట స్వామి గౌడ్, నవీన్ రెడ్డి, శ్రీకాంత్ రాంచందర్ పెంటమ్ రాజు, జ్యోతి, సరోజినీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

*–అంబర్ పేట, జనవరి 30 (నిఘా న్యూస్):*

## బిక్కవోలులో గాంధీ వర్ధంతి వేడుకలు




**బిక్కవోలు, జనవరి 30 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు పార్కు దగ్గర ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్ రెడ్డి వాసు, చిట్టిబాబు చౌదరి, గొర్రెల త్రిమూర్తులు, లింగాల ట్యాంకు రైతు సంఘం నాయకుడు తాళ్లపూడి హరి, యూత్ నాయకులు గున్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుక్స్ నగర్ లో మహాత్మా గాంధీ వర్ధంతి




**చిలుకానగర్, జనవరి 30 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి మహేందర్ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మ గాంధీ 77వ వర్ధంత ని చిలుకానగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతి కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొంపల్లి బాలరాజు, దండుగుల శంకర్, సుబ్బారావు, ఏడ్ల అంజయ్య, అమర్, సత్యం, కార్తీక్,హస్సన్ అలీ, నర్సింగ్, వినయ్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొని గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపితగా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చునని నిరూపించిన మార్గదర్శి అని ఆయన సేవలు స్మరించుకున్నారు. గాంధీజీ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పోరాట యోధుడుగా కొనియాడుతూ యువతీయువకులు ఆశయాల సాధనకై కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

## 420 హామీలను నెరవేర్చాలని..

### గాంధీ విగ్రహానికి వినతి పత్రం

### పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి




**పీర్జాదిగూడ, జనవరి 30 (నిఘా న్యూస్):** ఓ.. మహాత్మా కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించి వారిచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించాలని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నగర పరిధిలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికి 420 రోజులు అయిన సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల, ప్రభు, ఆంజనేయులు, బాలరాజు, యాసారం శ్రీనివాస్,కర్రె కుమార్, వెంకన్న, శంకర్, కిరణ్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘన, ద్రవ వ్యర్ధాలపై అవగాహన సదస్సు



**తూప్రాన్, జనవరి 30 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో ఐటిసి కంపెనీ ఆధ్వర్యంలో బంగారు భవిష్యత్ పై ఘన, ద్రవ వ్యర్ధలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు సంబంధిత శాఖ అధికారులకు ఐటీసీ వారు అవగాహన కల్పించారు. ఈసమావేశంలో కె.శేషాద్రి యంపిడిఓ, ఎన్ సతీష్, యంపిఓ, ఐటీసీ మెంటర్స్ భగత్, శ్రీనివాస్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా.. కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించు

### గాంధీ విగ్రహానికి నేతల వినతి పత్రం



**బాలాపూర్, జనవరి 30 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు 420 హామీలు ఇచ్చిందని, ప్రభుత్వ ఏర్పడి 420 రోజులైనా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఈ ప్రభుత్వానికి హామీలు అమలు నెరవేర్చేలా బుద్ధి ప్రసాదించాలని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. గురువారం మహత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను, మహిళలను, వృద్ధులు, వికలాంగులకు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. యువతకు రెండు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని యువతను నయవంచనకు గురి చేసిందని, నమ్మి ఓటు వేసిన పాపానికి తెలంగాణ సమాజం గొంతు కోసిన అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు భూపాల్ రెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి మాజీ కార్పొరేటర్ బొక్కా రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎం ఏ రజాక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భూపేష్ గౌడ్, సిద్దాల పెద్ద బీరప్ప, సిద్దాల భరత్, లక్ష్మణ్ ముదిరాజ్, బలరామకృష్ణ, గోపి యాదవ్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, జమాల్పూర్ సునీత, బాలరాజ్, లత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. స్వతంత్ర అభ్యర్థికి ప్రైవేటు టీచర్ల మద్దతు



**వరంగల్, జనవరి 30 (నిఘా న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్ ఈ నెల 27న జరిగే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ కూడా చైర్మన్, ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజు యాదవ్ కు ప్రైవేట్ టీచర్ల మద్దతు ఉంటుందని, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ ప్రతినిధులు, సుందర్ రాజు యాదవ్ ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో సునిల్ కుమార్ మాట్లాడుతూ,రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్ల కు కూడా ఓటు హక్కు రావడం శుభ పరిణామం అన్నారు. గత ఎన్నో ఏళ్లుగా ప్రయివేట్ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలు,హెల్త్ ఇన్సూరెన్స్, 12 నెలల పూర్తి వేతనం, సంక్షేమ బోర్డు, జీవో ఎం ఎస్ నంబర్ 1,ఇలా చాలా సమస్యలు, సుందర్ రాజ్ యాదవ్ దృష్టికి తీసుకెళ్ళాం అన్నారు. అందుకు అయన సానుకూలంగా స్పందిస్తూ, చట్ట సభకి నా గొంతు ద్వారా మీ సమస్యలను పరిష్కారించే విధంగా చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారని అన్నారు, అంతే కాకుండా లాక్డౌన్ సమయంలో సుందర్ రాజు యాదవ్ ప్రైవేట్ టీచర్లకు అందించిన సహాయ సహకారాలు మరువలేం అనిఅన్నారు. సహాయం చేయమని ఇంటికి వెళ్లి ఒక్క రోజు వేతనం ఇవ్వండని అర్థించినా,బరిలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి స్పందించలేదని విచారం వ్యక్తం చేసారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, వాళ్ళ సమస్యలు చట్ట సభలో వినిపించే సత్తా సుందర్ రాజు యాదవ్ కే ఉందని బలంగా విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు అని అభిప్రాయ పడ్డారు, రానున్న ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సుందర్ రాజు యాదవ్ గెలుపుకు కృషి చేస్తాం అని తెలిపారు. కార్యక్రమం లో చీఫ్ అడ్వైసర్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల అశోక్, టిపిటిఎఫ్ నాయకులు ముదిగొండ రాజు,ఎలికట్టే శ్రీనివాస్,అనిల్, సల్మాన్, ములుగు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా, బండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ మంజూరు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి డిమాండ్




**దామరగిద్ద, జనవరి 30 (నిఘా న్యూస్):** కేంద్రంలో ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాలలోనైనా కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్, సైనిక్ స్కూల్ వెంటనే మంజూరు చేయాలని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వ హామీ మేరకు జాతీయ హోదా కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం దామరగిద్ద మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామంలో జరిగిన సిపిఎం మండల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫిబ్రవరి ఒకటి నుండి కేంద్రంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా నారాయణపేట జిల్లా అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నదని, నారాయణపేట జిల్లా కేంద్రం అభివృద్ధి కోసం 500 కోట్ల ప్రత్యేక నిధులు బడ్జెట్ లో కేటాయించాలని కోరారు. ఇటీవల జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం కూడా అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. 12 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వ గత బడ్జెట్ లన్ని నారాయణపేట జిల్లాకు నిరాశన కలిగించాయని ఇప్పుడన్న నారాయణపేట జిల్లా ప్రజల ఆశలు నేరవేర్చాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గోపాల్, కామ్రేడ్ బాల్ రామ్,అంజిలయ్య గౌడ్ , సిపిఎం నాయకులు జోషి, అరుణ్, నరసింహ, హనుమంతు ప్రజానాట్య మండలి నాయకులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి రాళ్లు పడి తల్లి, కూతురు మృతి

- మరణించిన ఉపాధి హామీ కూలీలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్




**సిద్దిపేట, జనవరి 30 (నిఘా న్యూస్):** ఉపాధి హామీ పనులు చేస్తూ ప్రమాద వశాత్తు మరణించిన కూలీలకు 20 లక్షల ఎక్సగ్రెషియా ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో గురువారం ప్రతి రోజు కూలీగా వెళ్లినట్లే వెళ్లి ప్రమాద వశాత్తు మొరం గడ్డ కూలి మట్టి రాళ్లు కూలీలపై పడి తల్లి, కూతురు కందారపు సరోజన, అన్నారి మమత లు మరణించడం చాలా బాధాకరం అని, వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని, గాయపడిన వారికి ప్రభుత్వమే వైద్య సౌకర్యం కల్పించాలని అన్నారు. ఇట్టి ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన చర్యల పట్ల అవగాహన కల్పించాలని,పని ప్రదేశాల్లో ప్రథమచికిత్స కిట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. మరణించిన కూలీల కుటుంబాల పిల్లలకు విద్యతో పాటు ఇంటి సౌకర్యం, ఇందిరమ్మ భరోసా పథకం అమలు చేయాలని, ఉపాధి కూలీలందరికి కేంద్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, భద్రత చట్టం తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

# అనంతగుర్రప్పగారి పల్లిలో రైతులకు శిక్షణ

### ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ



**చంద్రగిరి, జనవరి 30 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం శ్రీలక్ష్మీ కృష్ణ ఉద్యాన ఉత్పత్తి దారుల సహకార రైతు సంఘం కలెక్షన్ సెంటర్, ఐతేపల్లి పంచాయతీ, అనంతగుర్రప్పగారిపల్లి, చంద్రగిరి మండలములో ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ గురువారం నిర్వహించారు. జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథరామి రెడ్డి మాట్లాడుతూ రైతు సంఘాల ఏర్పాటు ద్వారా చాలా ఉపయోగాలున్నాయని, సంఘాల ద్వారా కలెక్షన్ సెంటర్లను,కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లను నిర్మించి రైతులు మధ్య దళారుల ప్రమేయం లేకుండా మామిడి పంటను,మామిడి ఉత్పత్తులను నేరుగా అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని,రైతులు ఒక సమూహంగా మారినప్పుడు మాత్రమే ఉద్యాన,వ్యవసాయ పాడి రంగాలలో అభివృద్ధిని సాధించవచ్చని రైతులకు తెలిపారు.రాస్ కృషి విజ్ఞాన కేంద్రం,కరకంబాడి శాస్త్రవేత్త పి.యస్.సుధాకర్ మాట్లాడుతూ మామిడిలో డిసెంబర్, జనవరి మాసాలలో కురిసిన వర్షాలు,నేలలో నిల్వ ఉన్న తేమ,రాత్రి పగటి ఉష్ణోగ్రతలలో మార్పు,సరైన మోతాదులలోఎరువులు అందించక పోవడం,యాజమాన్య పద్ధతులను పాటించక పోవడం వలన పూత ఆలస్యం అవుతోందని,గత రెండు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరగడం,రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటం వలన ఫిబ్రవరి పది లోపు మొగ్గ పూతగా మారే అవకాశం ఎక్కువగా ఉంటుందని, రైతులు విచక్షణా రహితంగా కాకుండా అధికారుల,శాస్త్రవేత్తల సలహాలు పాటించి మందులను పిచికారి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ,గ్రామ ఉద్యాన సహాయకురాలు జ్యోతి, రైతు సంఘం అధ్యక్షుడు యం.మోహన కృష్ణ,రైతులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

### ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళులు






**ఇల్లందు, జనవరి 30 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ చూపిన బాటలో నడిచి యువత భవిష్యత్తులో మంచి దిశగా అడుగులు వేయాలన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని. ఆర్యవైశ్య మహాసభ వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో. ఇల్లందు పారిశుద్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య మహాసభ వాసవి క్లబ్ అన్నివేళల ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, బోళ్ల సూర్యం, కల్తీ పద్మ, పాయం స్వాతి, జాఫర్, ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ యువజన సంఘం అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలుగూరి నాగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వ్యామసాన్ని జనార్ధన్ రావు, శ్రీ హరి క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం డైరెక్టర్ కడెం రమేష్, తాటిపల్లి సుబ్బారావు, పుల్లూరు సతీష్ కుమార్, సైఫా రాజశేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి అరుణ్ పటేల్ సాయం



**హబ్సిగూడ, జనవరి 30 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ కి చెందిన ప్రేమలత (ప్రేమ) అకాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ వారి నివాసానికి వెళ్లి భౌతిక గాయానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు. తల్లి అలివేలును పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ సెక్రటరీ గడ్డం నరసింహ, మహిళా కాంగ్రెస్ గోవిందు ధనలక్ష్మి, చారీ, సచిన్, సునీల్, పల్లె శ్రీనివాస్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## గంజి నాగభూష ణమ్మకు టీడీపీ నివాళులు



**చంద్రగిరి, జనవరి 30 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఇరంగారిపల్లికి చెందిన జి.చెంగల్ రెడ్డి సతీమణి గంజి నాగభూషణమ్మ(55)గురువారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నేత ఇరుగు గురుమూర్తి, నాగభూషణమ్మ పార్ధీవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధర్యం చెప్పారు.

## కాళ్ళకల్ లో గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ వినతి పత్రం




**మనోహరాబాద్, జనవరి 30 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలు కోసం కాళ్ళకల్ గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం బిఆర్ఎస్ నేతలు వినతి పత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పురం నవనీత, మాజీ ఎంపీటీసీ శ్రీలత, ఆనంద్, బిఆర్ఎస్ మాజీలు అర్జున్, ఆంజనేయులు, భిక్షపతి, టివి.రావు, సోమేశ్, ఆజాం, వెంకటేష్, శ్రీరామ్, సత్యనారాయణ, శ్రీనివాస్, కుమార్, రాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు



**కీసర, జనవరి 30 (నిఘా న్యూస్):** రాంపల్లి దాయర గ్రామంలో పౌర హక్కులు, సివిల్ రైట్స్ పై అవగాహన సదస్సు కీసర మండల తహసీల్దార్ అశోక్ కుమార్, కీసర మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం అశోక్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు సమానత్వం హక్కు స్వేచ్ఛ, రాజ్యాంగపు పరివారపు హక్కు, సమానత్వ హక్కు భంగం కలిగినట్లయితే పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి దయారా మాజీ సర్పంచ్ గరుగుల అండాలు మల్లేష్, కీసర మండల్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గంగి ఆంజనేయులు, రాంపల్లి దయారా గ్రామ యం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గంగి ప్రభాకర్, ముక్క కుమార్, చౌక్కాపురం శ్రీరాములు, శ్రీకాంత్, ఇస్తారి, పుంద బలరాం, మామిడి నర్సింహ, గంగి దానమ్మ తదితరులు పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్ లోని రత్నానగర్ లో రూ.44 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్ నిర్మాణ పనులను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,కార్పొరేటర్ వై.అమృతతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్,బిజెపి నాయకులు, కార్యకర్తలు, బస్తీవాసులు పాల్గొన్నారు.

*-నల్లకుంట, జనవరి 30 (నిఘా న్యూస్):*

## సాయిబాబా మందిరంలో ఉచిత వైద్య శిబిరం



**తూప్రాన్, జనవరి 30 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో సాయిబాబా మందిర ఆవరణలో హైకోర్టు న్యాయవాది వెంకట్ స్వామి, అమ్మనాన్న జ్ఞాపకార్థం హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు.వైద్య శిబిరానికి క్యాంపుకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు, వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీతో పాటు ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గడ్డి వెంకటేష్ యాదవ్, ఫాక్స్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, శశిభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్, నర్సింగ్ రావు, జావేద్ పాష, నరేందర్ రెడ్డి, వెంకటేష్, ధనరాజ్, గౌతమ్, ఆజార్, షారుక్, నవీన్, ఇర్ఫాన్, కొండాపూర్ సత్యనారాయణ, జాకీర్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా బి ఆర్ టి యు వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీనివాస్




**హైదరాబాద్, జనవరి 30 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా బి ఆర్ టి యు వర్కింగ్ ప్రెసిడెంట్ గా సి.హెచ్. శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఉప్పల్ యంగ్ మెన్స్ 7 సీటర్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌గా గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా కార్మికుల పక్షాన పోరాటం చేసిన శ్రీనివాస్ యాదవ్ ను గుర్తించి బి ఆర్ టి యు భారత రాష్ట్ర కార్మిక సంఘంలో రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్ లో నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు జి రాంబాబు యాదవ్, పి నారాయణ, కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పోలే నిరంజన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పరశురామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన సిహెచ్. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. నిరంతరం శ్రామికుల పక్షాన పనిచేస్తానని వెల్లడించారు.

## వాసవి యూత్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



**చోడవరం, జనవరి 30 (నిఘా న్యూస్):** చోడవరం వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ సమాజ మందిరంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ చైర్మన్ అశోక్ పసుమర్తి అశోక్, సంఘ అధ్యక్షుడు పెన్నం రాజు,సెక్రటరీ విన్న కోట రాజేష్ ట్రెజరర్ శ్రీనివాస్ ఇంచార్జ్ ప్రసాద్ రాజు,ఆర్కే ప్రసాద్, కిరణ్ పాల్గొన్నారు.

## వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి



**పహాడీషరీఫ్ జనవరి 30(నిఘా న్యూస్):** వార్డు పరిధిలో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు 23 వ వార్డు నేత కౌసర్ సయ్యద్ అలీ అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ 23 వ వార్డులో రూ. 20 లక్షల వ్యయంతో సిసి రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సయ్యద్ అలీ మాట్లాడుతూ గతంలో నిధులు విడుదలై పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి తన వార్డులో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నిధులు కేటాయింపు కృషిచేసిన మాజీ చైర్మన్ అబ్దుల్లా సాది, ఇంచార్జ్ హైమద్ సాదికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ గౌస్ సయ్యద్ ఫిరోజ్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ప్రజాపాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- గాంధీ విగ్రహానికి వినతి పత్రం

**అందజేసిన బిఆర్ఎస్**



**కోయిలకొండ, జనవరి 30 (నిఘా న్యూస్):** అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ రోజుకి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత హామీలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను, రైతులను మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం కావడంతో బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ఉన్న మాత్మ గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. ఎన్నికల్లో ప్రజలకు పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలయాపన చేస్తున్నారని, అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అమలు కానీ హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని తెలిపారు. డిక్లరేషన్ల పేరుతో హామీల పేరుతో గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి, 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ప్రజలకు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చిన వంద రోజుల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసిందని, మోసపోయిన ప్రజల తరుపున బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26 కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31 కి వేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని, గురుకులాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని సుమారు 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బిఆర్ఎస్ పార్టీపై నిందలు వేయడం సరికాదని నాయకులు అన్నారు. 420 హామీలను నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైనా మంచి బుద్ధిని ప్రసాదించి, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహాత్మా గాంధీని వేడుకున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని, బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్, టీవీ కాజా, రాజవర్ధన్ రెడ్డి, నారాయణ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, సతీష్, కరుణాకర్ రెడ్డి, టి రాము, రైతులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడ్చల్ లో జాతిపితకు ఘనంగా నివాళులు



**మేడ్చల్, జనవరి 30 (నిఘా న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన బాటలోనే మనందరం పయనించాలని,అహింస, త్యాము,ధర్మము,స్నేహం వీటి ద్వారానే దేశంలో శాంతి చేకూరుతుందని,అహింస ద్వారా ఏదైనా సాధించవచ్చని దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చి మహాత్మా గాంధీ నిరూపించారని,అందుకే మనందరికీ ఆయన జాతిపిత అయ్యారని, ఆయన చూపిన బాటలోనే పయనించి దేశాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకువచ్చి,అన్ని రంగాలలో భారత దేశాన్ని ప్రపంచ దేశాల ముందు అగ్రగామిగా నిలపడంలో మనందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివ శంకర్ ముదిరాజ్,రేగు రాజు కురుమ,తాజా మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మాజీ కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్,కౌడే మహేష్ కురుమ,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం వెంకటేష్ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, లద్దిపీర్ల మురళీ గౌడ్, సద్ది ప్రకాష్ రెడ్డి, నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్, గర్దాస్ నరేందర్, టైలర్ రాజు గౌడ్ మేడ్చల్ మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు తలెత్తుకునేలా విద్యార్థులు ఎదగాలి

- విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలి
- పదవ తరగతి విద్యార్థులకు లక్ష్మీ నారాయణ కౌన్సిలింగ్



**మేడ్చల్, జనవరి 30 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కౌన్సిలింగ్ కార్యక్రమానికి మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్.వి.వి.లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్చి 21 నుండి పరీక్షలు ప్రారంభం అవుతాయని,అది చాలా శుభదినం అని ఆ రోజు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఎటువంటి భయము అక్కరలేదని కష్టపడి చదవాలని అనేక సూచనలు చేశారు. పరీక్షకు పోయేటప్పుడు కొత్త పెన్నును కొనుక్కొని ఉపయోగించవద్దని, కనీసం కొన్ని పేజీలు రాసిన తర్వాత ఆ పెన్ను వాళ్ళ చేతికి అనువుగా ఉండి చక్కటి రాత రాయడానికి అవకాశముంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి మూడు లక్ష్యాలు ఉండాలి. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా మూడు లక్ష్యాలు ఉండాలని అన్నారు. మొదటిది మన తల్లిదండ్రులు గర్వపడుతూ అందరికీ చెప్పగలగాలి మా కొడుకు ఇది సాధించాడని, రెండోది మనం ఏ పాఠశాలలో అయితే విద్యను అభ్యసిస్తామో అదే పాఠశాలకు మనం ముఖ్య అతిథిగా వెళ్లాలి, మూడోది మన ఆటోగ్రాఫ్ సంతకంగా మారాలి. ఇలా ప్రతి విద్యార్థి మూడు విషయాలు తప్పనిసరిగా జీవితాల్లో గుర్తించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డాక్టర్ రామాచారి,ట్రస్మా జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు స్వామి దాస్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంజుల, మండల అధ్యక్షులు గిరిబాబు, జనరల్ సెక్రెటరీ రాధాకృష్ణ, ట్రెజరర్ రమేష్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసి గదినెక్కిన కాంగ్రెస్

**మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు**



**ఘట్ కేసర్, జనవరి 30 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదంటూ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అబద్ధాలు చెప్పి శక్తికి మించిన హామీలను ప్రజలకు ఇచ్చి మోసం చేసి ఓట్లు వేయించుకొని గద్దెక్కిన కాంగ్రెస్ పార్టీ, ఇటు రైతాంగాన్ని, అటు ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలను ఎండ గడతామని ఆయన హెచ్చరించారు. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి జనవరి 26 అర్ధరాత్రి 12 గంటలకు రైతుల ఖాతాలో టింగ్ టింగ్ అంటూ డబ్బులు పడతాయని చెప్పిన మాటలు ఏమాయే అని ప్రశ్నించారు. 26 జనవరి పోయి నాలుగు రోజులు అవుతుంది అయినా రైతు భరోసా డబ్బులు పడకపాయే అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మోసం చేసే ప్రభుత్వం అని ఆయన చెప్పారు. వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు పథకాలను న్యాయబద్ధంగా అందించాలని వారు కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ననావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి ,పోచారం మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, అక్రమ్ అలీ, నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, కొమ్ము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నిజాంపేట్, జనవరి 30 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని ఎమ్మెల్యే స్వగృహంలో రాంరెడ్డి పేట్ గ్రామానికి చెందిన గులా దత్తుకి రోడ్డు ప్రమాదం జరిగి నిమ్స్ హాస్పిటల్లో అడ్మిట్ అయినందున వారికి అత్యవసర ఆరోగ్య చికిత్స ఖర్చుల నిమిత్తం ఎల్ ఓ సి ఆరు లక్షల రూపాయల చెక్కును అందజేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు మధ్యతరగతి కుటుంబాలకు ఎల్ ఓ సి సీఎం సహాయ నిధి పేదలకు వరం లాగా ఉంటుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎల్ ఓ సి, సీఎం సహాయనిధి బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు చెక్కులు అందజేసేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ధనిక అన్ని వర్గాల వారికి అర్హులైనటువంటి వారికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. బాధితుడు మాజీ సర్పంచ్ భూమేష్ సహకారంతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎల్ఓసి చెక్కు అందుకున్న బాధితుడు మాట్లాడుతూ మాది నిరుపేద కుటుంబం రోడ్డు ప్రమాదంలో కాళ్లు విరిగిపోయింది. ఆలాంటి సమయంలో ఎల్ఓసి రావడంతో ఎమ్మెల్యే కు చేతులు జోడించి కంటతడి పెట్టుకున్నాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూమేష్ దత్తు తదితరులు ఉన్నారు.

## డాక్టర్ జయ ప్రసాద్ కు ప్రభుత్వ అవార్డు

**అభినందించినఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



**తాండూరు, జనవరి 30 (నిఘా న్యూస్):** తాండూరు డాక్టర్ జయ ప్రసాద్ మెదక్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తమ డాక్టర్ గా ఎంపిక కావడంతో జిల్లా కలెక్టర్ ఉత్తమ డాక్టర్ గా డాక్టర్ జయ ప్రసాద్ కు ప్రశంస పత్రం అందించారు. దీంతో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ డాక్టర్ జయ ప్రసాద్ కు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ జయ ప్రసాద్ సేవలకు గుర్తింపు లభించిందని అభినందించారు.

## జల్ పల్లిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం

**వినతి పత్రం అందజేసిన సూరెడ్డి కృష్ణారెడ్డి, యంజాల అర్జున్**



**పహాడీషరీఫ్, జనవరి 30 (నిఘా న్యూస్):** జాతిపిత స్వర్గీయ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పించిన జల్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ వర్యులు, రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు, జల్పల్లి మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సూరెడ్డి కృష్ణారెడ్డి, అర్జున్ తదితరులు మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా రెడ్డి ఆదేశానుసారం జల్పల్లి మున్సిపాలిటీలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. ఓ మహాత్మా ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించు, జ్ఞానం ప్రసాదించు ఇచ్చిన హామీలు నెరవేర్చమని సీనియర్ నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సూరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ,. హామీలు నెరవేరేవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, సీనియర్ నాయకులు పోలేమోని నాగేష్ ముదిరాజ్, జామ రాజు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలపై న్యాయ పరమైన చర్యలు

**బోడుప్పల్ కాంగ్రెస్ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు**



**బోడుప్పల్, జనవరి 30 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జెన్నరాజు తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మద్దతుతో రాజకీయాల్లో, వ్యాపారంలో ఎదుగుతున్న తనపై కొందరు వ్యక్తులు నిరాదరామైన ఆరోపణలు చేస్తూ తనతో పాటు, తన కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేస్తూ అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దేవేందర్ నగర్ లోని రిక్షపుల్లర్ కాలనీలో తన తండ్రి రిక్ష కార్మికుడిగా, తల్లి పలు ఇండ్లలో పని చేస్తూ ఈ స్థాయికి తీసుకొచ్చారన్నారు. కుటుంబ సభ్యుల సహకారంతో చిన్న వ్యాపారం మొదలు పెట్టి ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. గతంలో కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయకుండా కొందరు అడ్డుకున్నారని అన్నారు. తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి తనపై తప్పుడు కేసులు పెట్టించారన్నారు. బోడుప్పల్ పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న కొంతమంది తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ దాడులకు పాల్పడుతున్నారన్నారు. తనపై ఆరోపణలు చేస్తున్న వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ కాలనీ అధ్యక్షులు దుప్పల్లి భగవంతు, మాల్ద కృష్ణ, జోగు సుధాకర్, మొగిలిపాక శంకర్, కాటం స్వామి, బైరు మధు, కర్ర బీరప్ప, స్థానిక శశి కుమార్, మురళి గౌడ్, ఏనుగు శ్రీశైలం, జన్న ధర్మయ్య, నకిర్త తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

### టియుసిఐ అనుబంధం రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిరణ్

**మద్దూర్, జనవరి 30 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (రి నెం: హెచ్ -96 అనుబంధం టి యు సి ఐ) ఆధ్వర్యంలో గురువారం మద్దూర్ మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ కు మెమోరండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు 129 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పని చేస్తూ ఉన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడే వారే మున్సిపల్ కార్మికులు శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి అయినా నేటి కాలంలో మున్సిపల్ కార్మికులు మల మూత్రాలు అపరిశుభ్రమైన గుంతల్లో దిగి శుభ్రం చేస్తూ ఊపిరాడక శవాలుగా మిగిలిపోతున్నారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం సామాన్య కార్మికులందరికీ చేరనే దౌర్భాగ్య స్థితి నేడు ఉన్నది పంజాబ్ కాంట్రాక్టు వర్కర్స్ సుప్రీంకోర్టుకు లో వేసిన రెడ్డి పిటిషన్ పై 2016లో ఒకే రకమైన పనికి ఎక్కువ తక్కువ వేతనాలు ఇవ్వరాదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది భారత రాజ్యాంగం ప్రకారం అత్యున్నత న్యాయస్థానం తీర్పును అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి కానీ మూడవసారి కేంద్రంలో అధికారం కు వచ్చిన మోడీ దీని అమలు గురించి కనీసం నోరు కూడా మెదపడం లేదు తెలంగాణలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేసీఆర్ కానీ నేటి రేవంత్ రెడ్డిలు ఎలాంటి కార్యాచరణ తీసుకోవడం లేదు రాష్ట్రంలో అన్ని రకాల కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ కు సుమారు రెండున్నర లక్షల మంది ఉన్నారు 2025 సంవత్సరంలో కార్మికులు సంఘ విభేదాలు పక్కనబెట్టి ఐక్యత రెగ్యులరైజ్ కోసం ఉద్యమించాలని పిలుపునిస్తున్నాం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు పొందుతున్న వేతనాలతో నేడు పెరిగిపోతున్న ధరలతో బోటా బోటిగా బతుకు బండి లాగిస్తున్నారు. కొన్ని మున్సిపాలిటీలలో బడ్జెట్ లేదని నేపంతో ధరల సహకారంలో వేతనాలు ఇవ్వడం లేదు ప్రావిడెంట్ ఫండ్ సక్రమంగా చెల్లించడం లేదు ప్రతినెలా ఈఎస్ఐ కార్మికుల వేతనాల నుండి కట్టవుతుంది కానీ ఈ యస్ ఐ హాస్పిటల్ సౌకర్యం లేదు. అందుబాటులో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్ ను అనుసంధానం చేయడం లేదు. అలాగే ప్రభుత్వం ఈఎస్ఐ హాస్పిటల్ లో సరైన మందులు డాక్టర్స్ అందుబాటులో లేక కార్మికులు వైద్యం కోసం



అప్పులు వేసి ప్రైవేటు హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారు. ఈఎస్ఐ కార్డ్ ద్వారా సరైన వైద్యం అందేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉన్నాము. మున్సిపాలిటీలలో పనిచేస్తున్న నాన్ మాస్టర్ రోల్ కార్మికులను చట్టబద్ధంగా రెగ్యులర్ చేయాలని కానీ కొన్ని మెలికలతో రెగ్యులర్ చేయడం లేదు. అత్యంత అపరిశుభ్రమైన పనులు మునిగి తేలుతున్న కార్మికులకు నెలల తరబడి సభ్యులు నూనెలు బట్టలు కూడా ఇవ్వకు ఇవ్వడం లేదు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సేఫ్టీ కిట్స్ కూడా ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ వార్షిక బడ్జెట్లో మునిసిపల్ కార్మికులకు కేటాయించినటువంటి నిధులు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. వెంటనే కార్మికులకు రావాల్సినటువంటి నూనెలు సబ్బులు బట్టలు చెప్పులు సేఫ్టీ కిట్స్ ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు జాతీయ సెలవులు పండగ సెలవు దినాలను అమలు చేయాలని వారు కోరారు. కార్మికులు ఆందోళనలకు వెళ్లే విధానాలు అవలంబించొద్దని హెచ్చరించారు. మద్దూర్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నారాయణపేట జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటీ, నర్సిములు మాస్ లైన్ సబ్ డివిజన్ కార్యదర్శి కొండ, నర్సింహులు, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి బీములు, మైపాల్, అంజి, మొగులయ్య, రాములమ్మ, రాజు, అంజప్ప,ఎగ్ బాల్, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

---



వలిగొండ మండలం గోపరాజుపల్లి బిజెపి నాయకులు పాలకూర్ల ఆనంద్, కల్లుగీత కార్మికుడు హఠాత్తుగా మరణించడం జరిగింది. కల్లుగీత కార్మిక రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, జనసేన మేడి కుమార్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

*-వలిగొండ, జనవరి 30 (నిఘా న్యూస్):*

## ప్రభుత్వ ఆసుపత్రికి సిమెంట్ బెంచీలు అందజేత



**గన్నవరం, జనవరి 30 (నిఘా న్యూస్):** గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి మానవతా స్వచ్ఛంధ సంస్థ రూ.40 వేలు విలువ గల 10 సిమెంట్ బెంచీలను వితరణ చేసింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యములో సంస్థ స్థానిక అధ్యక్ష, కార్యదర్శులు మదుపల్లి బాల కృష్ణ మూర్తి, కర్రా వరప్రసాదరావు వీటిని ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్లు దేవినేని సులోచనా రాణి, బి. నాగప్రసాద్, రాష్ట్ర వాక్సిన్ కేంద్ర అధికారి దేవానంద్, ప్రధాన వైద్యాధికారి సారమ్మలకు గురువారం అందచేశారు. మదుపల్లి బాలకృష్ణ మూర్తి, మోటమర్రి శేఖర్, ముక్కామల సుబ్బారావు, కర్రా వర ప్రసాదరావు, పొట్లూరి రామకృష్ణారావు, వీసం ప్రసాదరావు, పలగాని శివాజీ, దోనవల్లి నాగేశ్వరరావులు వితరణ చేసారు. ఈ బెంచీలు ఆసుపత్రికి వచ్చే వ్యాధిగ్రస్తులకు, వారి సహాయకులకు ఎంతగానో ఉపకరిస్తాయని, వీటిని అందించిన మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంస్థ సభ్యులు ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పువ్వుల ఆదినారాయణ, మద్ది రాధిక, సయ్యద్ లాల్, నూతక్కి రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.


## కటికనపల్లిలో రేవంత్ చిత్రపటానికి పాలభిషేకం



**ధర్మపురి, జనవరి 30 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి నాలుగు పథకాలలో ఒకటైన రైతు భరోసా పథకం కింద కటికనపల్లి గ్రామ రైతుల ఖాతాలలో డబ్బులు జమైనందున గురువారం కటికనపల్లి గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు గ్రామ మాజీ ఉపసర్పంచ్ రామడుగు గంగారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తిరుపతి రెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈదుల రాజేశ్వర్ రెడ్డి,శివ కుమార్ రెడ్డి,చేపూరి లచ్చయ్య,బోనగిరి పెద్దులు,గూడ పవన్ రెడ్డి,తుమ్మ కనకయ్య ,పొన్నం కృష్ణ,భువనగిరి అజయ్ కుమార్,బల్ల రమేష్,బోనగిరి మహేష్,రేండ్ల సురేష్,ఐలవేణి శ్రీనివాస్,కట్కూరి ప్రతాప్ రెడ్డి,చేపూరి శేఖర్,బోనగిరి కోటయ్య,గూడ శంకర్ రెడ్డి, చేపూరి తిరుపతి,తాళ్ళ నర్సయ్య,జంగిలి మధు, కాల్వ ప్రవీణ్,రామడుగు వంశీకృష్ణ, దాసరి రమేష్,చెవులమద్ది రమేష్, ముల్కలా మల్లయ్య, పెసరి స్వామి, కాశీం,గ్రామ నాయకులు, యువకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాలీబాల్ ప్లేయర్స్ కు టీ షర్టుల పంపిణీ

### వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు, జనవరి 30 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీలోని శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాల సందర్భంగా వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో నిర్వహించిన వాలీబాల్ ప్లేయర్స్ కు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ టీ షర్టులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి,దయాకర్ రెడ్డి,సురేందర్ గౌడ్,సత్యనారాయణ,యుగంధర్ రెడ్డి,సర్వేశ్,శివ ప్రభ,బాపనపల్లి రమేష్,మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఆర్ జి కే లో గాంధీ విగ్రహానికి సింగిరెడ్డి నివాళులు

**ఘట్ కేసర్, జనవరి 30 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా అంటే సంస్కృతంలో ఉన్నతమైన ఆత్మ లేదా పూజనీయ మహాత్మా అనే ప్రత్యేక పదము అతనికి మొట్ట మొదటిసారిగా 1914లో దక్షిణాఫ్రికాలో వర్తింపజేయబడిందని ఆయన కొనియాడారు. భారత దేశ స్వాతంత్రం కోసం విజయవంతమైన ప్రచారానికి నాయకత్వం వహించడానికి అహింసాత్మక ప్రతిఘటన ఉపయోగించారని ఆయన అన్నారు. బ్రిటిష్ పాలనలో అతను ప్రపంచ వ్యాప్తంగా పౌర హక్కులు, స్వేచ్ఛ కోసం ఉద్యమాలను ప్రేరేపించాడని తెలిపారు. 1921లో భారత జాతీయ కాంగ్రెస్



కు నాయకత్వం వహించి గాంధీజీ పేదరికాన్ని తగ్గించడం మహిళల హక్కులను విస్తరింప చేయడం మతపరమైన, జాతిపరమైన స్నేహాన్ని నిర్మించడం అంటరానితనాన్ని అంతం చేయడం, అన్నిటికంటే ఎక్కువగా స్వరాజ్యం లేదా స్వయం పాలనను సాధించడం కోసం దేశవ్యాప్తంగా ప్రచారాలకు నాయకత్వం వహించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, ఉపాధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర రాజు, పోచారం మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వినోద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంతం శంకర్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డి, ఆంజనేయులు గౌడ్, రమేష్, కృష్ణ నాయక్, మధుకర్ రెడ్డి, జాఫర్ హుస్సేన్, నరేష్ గౌడ్, నరసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, పద్మ, లక్ష్మీ, శశికళ, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలి

- లేదంటే బీసీల యుద్ధ భేరి తప్పదు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శీలం స్వామి

**ముస్తాబాద్, జనవరి 30 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి సభలో ఇచ్చిన హామీ బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థలు ఎన్నికల కంటే ముందే బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనతో పాటు ప్రకటించిన ఇతర సంక్షేమ, అభివృద్ధి అంశాలపై నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆనాడు ఎన్నికలకు వచ్చే ముందు ఇచ్చిన హామీలు మొదటి అసెంబ్లీ సెషన్స్ లోనే బీసీ సబ్ ప్లాన్ కు నిధులు మంజూరు చేస్తామని, బీసీ సంక్షేమానికి లక్ష కోట్లు కేటాయిస్థామని, బీసీ ప్రెస్ క్లబ్ లు, ఐక్యతా భవనాలు, స్టడీ సర్కిల్లు, క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని, బీసీలకు కొత్త గురుకులాలు ఏర్పాటు చేస్తామని,నవోదయ



పాఠశాలలాగే బీసీలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేస్తామని, వృత్తి బజార్లు ఏర్పాటు, తెలంగాణ బీసీ సంఘం కుల వృత్తుల కార్పొరేషన్లకు విరివిగా నిధులు ఇచ్చి, పాలక మండల్లను నియమించడం తదితర ఎన్నో అంశాలను కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ పొందుపరచి వాటి ఊసే మరచిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విధంగా బీసీలపై చిన్న చూపు చూస్తే బీసీ మేధావులను, ఉద్యోగులను, నిరుద్యోగులను, రైతులను, కార్మికులను, కర్షకులను కలుపుకొని పెద్ద మొత్తంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, కంచం నర్సింలు, పుల్లూరి శ్రీనివాస్, కోడె శ్రీనివాస్, పర్శరాములు, శేఖర్ చారి, బాలేల్లు, రాజు, మహేష్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

# బండి చిత్రపటానికి పాలాభిషేకం

- గద్దర్ ను అభిమానిస్తాం కానీ ఆయన భావజాలాన్ని వ్యతిరేకిస్తాము
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్

**కరీంనగర్, జనవరి 30 (నిఘా న్యూస్):** పద్మశ్రీ అవార్డుల విషయంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బండి సంజయ్ కుమార్ కౌంటర్ ఇస్తూ గద్దర్ ను అభిమానిస్తాం కానీ ఆయన భావజాలాన్ని మాత్రమే వ్యతిరేకిస్తాం అని అన్నారు. దీనికి. కాంగ్రెస్ శ్రేణులు సంజయ్ వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేశారు. కొన్నిచోట్ల బండి దిష్టిబొమ్మలను దగ్ధం చేసి అతనిపై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు. ఈ చర్యలను ఖండిస్తూ గురువారం కరీంనగర్ స్థానిక 40 వ డివిజన్ లో స్థానిక డి మార్ట్ దగ్గర బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, డివిజన్ ఇంచార్జ్ ఊగిలే సుధాకర్ పటేల్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలతో కలసి ఎంపీ కేంద్ర హెూం మంత్రి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుధాకర్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ గుండాలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి మా నాయకుడిపై వ్యక్తిగత దూషణలకు దిగితే చూస్తూ ఊరుకోం తగిన విధంగా బుద్ధి చెబుతాం. మీకు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిపై మాట్లాడాలి



మీ ప్రభుత్వం ఈ 14 నెలల కాలంలో తెలంగాణ ప్రజలకు ఏం చేసిందో దమ్ముంటే వివరించండి. ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు మీకు చిత్తశుద్ధి ఉంటే దమ్ముంటే మాతో బహిరంగ చర్చకు రావాలి అని సవాల్ విసిరాడు. మరొక మారు బండి సంజయ్ ని విమర్శించి దిష్టిబొమ్మలను తగలబెట్టిన కాంగ్రెస్ నాయకులను రోడ్లమీద తిరగనివ్వం జాగ్రత్త అని హెచ్చరించారు.

---

# ఆరు గ్యారంటీలు 420 హామీలు వెంటనే నెరవేర్చాలని

### మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి

**ఘట్కేసర్, జనవరి 30 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఘట్కేసర్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి ఓ వినతి పత్రాన్ని సమర్పించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘట్కేసర్ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఇచ్చిన ఆదేశానుసారం గురువారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచినందున, ఆ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి నమ్మించి, ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, రైతు సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, మాజీ డైరెక్టర్ ప్రిన్స్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, కొమ్మగొని రమాదేవి, మహిపాల్



గౌడ్, బండారి ఆంజనేయులు గౌడ్, బేతాళ నరసింహారావు, ఘట్కేసర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంపాల సుధాకర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె షౌకత్మీయ, బొక్క సురేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మందాడి శ్రీనివాస్ రెడ్డి, బొంత సుధాకర్, అబ్దుల్ అజీజ్, అను భాయ్, కృపనిధి, ఎం ఏ ఖలీల్, పల్లె విజయ్ గౌడ్, పడిగం వెంకటేశ్వరరావు, ఎర్రోళ్ల సత్తి, కందకట్ల రాధాకృష్ణారెడ్డి, దేవరకొండ రాజు చారి, కుతాడి సతీష్, బిజిలి సదానందం, బి శ్రీనివాస్ గౌడ్, కనుగంటి నగేష్, ఎండి నజీర్, పోతాని రాజు, మహిళా నాయకురాలు షాజహాన్ బేగం, లక్ష్మయ్య, రెడ్డబోయిన శ్రీశైలం ముదిరాజ్, రాజేష్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఎండి సిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రేడ్ల రేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మాద శంకర్ గౌడ్ గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కుని అంతర్జాతీయ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.


*-వలిగొండ, జనవరి 30 (నిఘా న్యూస్):*

## ఘనంగా మహాత్మ గాంధి వర్ధంతి వేడుకలు



**నాగారం, జనవరి 30 (నిఘా న్యూస్):** నాగారంలో ఘనంగా మహాత్మ గాంధి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం మహాత్మ గాంధి వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ 2023 తెలంగాణా రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో 420 హామీలిచ్చి మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 420 రోజులు అయిన సందర్బంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆదేశాల మేరకు నిరసనగా 9వవార్డు పరిధిలోని బాపూజీ నగర్ కాలనీలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించిన నాయకులు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు తెళ్ళ శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్స్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి, కౌకుట్ల అనంత్ రెడ్డి, కౌకుట్ల మమత కృష్ణా రెడ్డి, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్,నాయకులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, బండారి శ్రీకాంత్ యాదవ్,యాకయ్య, చంద్రయ్య, సత్యంరాజు, చెండి శ్రీనివాస్,యాదయ్య,లింగం,సోనారం చౌదరి,లక్ష్మణ్,అరుణ్, శ్రీనివాస్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బాలుర కబడ్డీ జట్టు ఎంపిక



**వలిగొండ, జనవరి 30 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం మునగాల తుర్కపల్లి గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా 71వ సీనియర్ బాలుర కబడ్డీ జట్టు ఎంపిక యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ ఆధ్వర్యంలో జరిగాయి. కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారుల నైపుణ్యతను వారి ఆట క్రమశిక్షణ చూసి ఫిబ్రవరి నెలలో అదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మన జిల్లా క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ గ్రామ మాజీ ఎంపిటిసి పల్సం సతీష్ గౌడ్ మాజీ సర్పంచు గుండు శేఖర్ రెడ్డి వార్డ్ మెంబర్ మరి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు నోముల నరేందర్ పెంట రెడ్డి యాదవ సంఘం అధ్యక్షులు ఉడుత శంకరయ్య పల్సం మత్స్యగిరి గ్రామ ప్రజలు యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.ద

## బీసీ రాజకీయ యుద్ధభేరి కరపత్రాల ఆవిష్కరణ



**వరంగల్, జనవరి 30 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ లో బొడ్రాయి దగ్గర ఫిబ్రవరి 2న హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరగబోవు బీసీ రాజకీయ యుద్ధ భేరికి మద్దతుగా 42వ డివిజన్ లో జినుక రమేష్ కురుమ ఆధ్వర్యంలో ఆదివారం జరగబోవు బీసీ రాజకీయ యుద్ధ భేరిని విజయవంతం చెయ్యాలని ఈరోజు కరపత్రాల ఆవిష్కరణ జరిగినది అనంతరం ప్రచార వ్రతాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై బీసీ రాజకీయ యుద్ధభేరి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, శెంకేశి అనిల్, మండల సీతారాములు కురుమ, కంచ మల్లయ్య కురుమ మండల నరసింహారా ములు వడ్డే శిరీష్ సుమన్ కురుమ, దువ్వ రాజు ఎలుగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన



**పెబ్బేరు, జనవరి 30 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలోని మాస్టర్ మైండ్స్ హై స్కూల్ నందు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు సేఫ్టీ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిబుల్ రైడింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. –

# అశ్వారావుపేటలో.. ఒకే వేదికపై ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే



**అశ్వారావుపేట, జనవరి 30 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ 4వ మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. ఒకే మేదికపై ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పాల్గొనడంతో అభిమానులు ఆశ్యర్యానికి గురయ్యారు. పార్టీలను పక్కన పెట్టి ఇద్దరు నేతలు జ్యోతి వెలిగించారు. ప్రమాణస్వీకారం చేస్తున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ సభకు విచ్చేసిన ఇద్దరిని శాలువాతో సత్కరించారు. 3 సంవత్సరాలు పూర్తి చేసుకుని 4 వ సంవత్సరంలో అడుగు పెడుతున్నందుకు వారికి అభినందనలు తెలిపారు.

# ఆంజనేయ నగర్ పార్కు స్థలంలో అక్రమ నిర్మాణం

- పార్కులో చెట్లు నరికి వేసి నందుకు గతంలో జరిమానా విధింపు
- కాలనీలో పార్కు స్థలాలను అమ్ముకుంటున్నారని ఆరోపణలు
- మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన గాదే రమణారెడ్డి





**బోడుప్పల్, జనవరి 30 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని ఆంజనేయ నగర్ కాలని పార్కు స్థలంలో అక్రమ నిర్మాణం చేపడుతున్నారని ఆంజనేయ నగర్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి గాదె రమణారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. గతంలోనూ ఓ ఇంటి నిర్మాణం కోసం, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు అధికారికంగా తమకు అభ్యంతరం లేదని సదురు ఇంటి యజమానికి లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారని ఆయన విమర్శించారు. పార్కు స్థలాలలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని సుప్రీం కోర్టు నిబంధనలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. సదరు పార్కులో గతంలోనూ సంక్షేమ సంఘం నాయకులు సుమారు పది చెట్లను నరికి వేశారని, ఆ వ్యవహారంపై అధికారులు జరిమానా సైతం విధించిన విషయం తెలిసిందేనని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ పార్కులను కాపాడలేని నేపథ్యంలో తమ సంస్థ ద్వారా న్యాయంపరమైన పోరాటానికి దిగుతామని గాదె రమణారెడ్డి వెల్లడించారు. పార్కు స్థలాల్లో నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేమని ఆయన ప్రకటించారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

## వైద్యాధికారులు మహమ్మద్ షాద్, ధనూష్



**బెల్లంకొండ, జనవరి 30 (నిఘా న్యూస్):** కుష్టు వ్యాధి అనేది సాధారణమైన వ్యాధి అని ఇది మైక్రో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వల్ల వ్యాపిస్తుందని ఇది అంటువ్యాధి కాదని అవగాహన కలిగి ఉండటమే కుష్టి వ్యాధి నివారణ మార్గం అని వైద్యాధికారులు డాక్టర్ ధనుష్ డాక్టర్ మహమ్మద్ షాద్ లు అన్నారు. పల్నాడు జిల్లా కోసూరు మండలం క్రోసూర్ పిహెచ్సిలో గురువారం జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి పరిష్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ కుష్టి వ్యాధిగ్రస్తుల పట్ల చూపిన ప్రేమ మరియు సేవా ఎనలేనిది అన్నారు. గాంధీ కుష్టురోగులను తన ఆశ్రమంలో ఉంచి వారి గాయాలను తన చేతులతో శుభ్ర పరిచి తద్వారా ప్రపంచానికి కుష్టి వ్యాధిగ్రస్తులను తాకిన గాయం శుభ్రం చేసినా కుష్టి వ్యాధి సోకదని తెలియజేశారని పేర్కొన్నారు. గురువారం వైద్య ఆరోగ్య శాఖ తరపున స్పర్శ లెప్రసీ క్యాంపెయిన్ సందర్భంగా లేప్రేసి నివారణ ఉద్యమంపై ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి బాధితుల పట్ల వివక్ష చూపకుండా వారిని మనలో ఒకరిగా చూస్తూ వారికి సహకరిద్దాం అన్నారు చర్మం మీద స్పర్శ లేని మచ్చలు ఉన్నవారు దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకొని ఉచితంగా చికిత్స పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ సూపర్వైజర్ శివుడు స్టాఫ్ నర్స్ వీరయ్య ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ ఫార్మా సిస్ట్ సయ్యద్ ఫాతిమా హెల్త్ అసిస్టెంట్ ప్రేమ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి శాపంగా మారిన జగన్ పాలన

## జగన్ పాలనలో దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థ

## ప్రభుత్వ విప్ యార్లగడ్డ

**గన్నవరం, జనవరి 30 (నిఘా న్యూస్):** వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యానించారు. గురువారం నాడు విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. జగన్ మోహన్‌రెడ్డి హయాంలో చేసిన రూ.10లక్షల కోట్ల అప్పుతో, ఏడాదికి రూ.71వేల కోట్లు అసలు, లక్షా 40వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లింపు భారం రాష్ట్ర ఖజానాపై పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఏడు నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను ఇలా మొత్తం సుమారు రూ.22వేల కోట్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిందని అన్నారు. విద్య వ్యవస్థను, వైద్య ఆరోగ్య వ్యవస్థను నాశనం చేశారని దుయ్యబట్టారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ రూ.450కోట్లు, చిక్కిలు, కోడి గుడ్లు రూ.256కోట్లు, ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1800కోట్లు, ఉద్యోగులకు బకాయిలు రూ.20వేల కోట్లు, ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు రూ.19వేల కోట్లు, గృహ నిర్మాణం బకాయిలు రూ.7,800కోట్లు, ఉపాధి హామీ బకాయిలు రూ.2,100కోట్లు ఇలా మొత్తం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ.1.40లక్షల కోట్లు ఉన్నాయని చెప్పారు. ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా బకాయిలు పెట్టలేదని చెప్పారు. ఇలా తెచ్చిన అప్పులను ప్రభుత్వం ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం వంటి వాటిపైన కాకుండా జగన్ మోహన్‌రెడ్డి విలాసాలు, జల్సాలకు ఖర్చు చేశారని ఆరోపించారు. జగన్ మోహన్‌రెడ్డి విలాసాలు, జల్సాలకు రూ.19,871.35కోట్ల ప్రభుత్వ ధనం దుబారా చేశారని అన్నారు. రుషి కొండపై విలాసవంతమైన భవనాల నిర్మాణానికి రూ.600కోట్లు, ప్రకటనల పేరుతో తన సొంత పత్రిక సాక్షి పత్రికకు దోచిపెట్టిన మొత్తం రూ.500 కోట్లు, తాడేపల్లి ప్యాలస్ నిర్వహణకు ప్రజాధనం ఖర్చు రూ.15.25కోట్లు, పట్టాదారు పాస్



పుస్తకాలపై జగన్ ఫొటోలకు రూ.13కోట్లను ఖర్చు చేశారని వెల్లడించారు. అయిదేళ్లలో అధికారాన్ని అడ్డు పెట్టుకుని లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ కేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్‌కు అనుమతులు ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లను జగన్ మోహన్‌రెడ్డి, ఆయన అనుచర గణం దోచుకున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టిన ఘనత జగన్ దే అని విమర్శించారు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోలు, రేషన్ బియ్యంలో చేతివాటం చూపారని అన్నారు. చివరకు చిన్నారుల పోషణకు పెట్టే చిక్కిలు, కోడి గుడ్ల వంటి వాటిల్లో కూడా జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ఐయిదేళ్ళ పాలన రాష్ట్ర ప్రజల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రచారానికే పరిమితమైన ప్రజాపాలన

## బిఆర్ఎస్ నాయకులు నిమ్మశెట్టి విజయ్

**వేములవాడ, జనవరి 30 (నిఘా న్యూస్):** ప్రజాపాలన పేరుకే పరితమైందని, ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడం లేదని బీఆర్ఎస్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ అన్నారు, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు వేములవాడ పట్టణంలోని గాంధీనగర్లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు వెంటనే అమలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆబద్దాలతో అధికారంలోకి వచ్చి 420 రోజులైంది కానీ 4 పథకాలు కూడా అమలు కాలేదన్నారు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలో ఏ ఒక్క గ్యారెంటి సంపూర్ణంగా అమలు చేయలేదని విజయ్ అన్నారు. అలాగే రైతులకు రైతు భరోసా 15 వేలు ఇస్తామని 12 వేలులు ఇస్తామని చెప్పడమే కానీ కానీసం ఆ ఆరు వేలు కూడా ఇవ్వకుండా రైతులని ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు. మొన్నటికి మొన్న 4 గ్యారంటీల ఆమలు అనీ లిస్ట్ లో పేర్లు చెప్పి రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మియ భరోసా,రైతు భరోసా అంటూ ప్రజలను గారడి చేశారే తప్ప ఏక్కడ వాటిని ఆమలు చేయలేదన్నారు. దరఖాస్తుల పేరిట ప్రజలను ఆశల పల్లకీలో ఉంచి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారనీ ఆన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పథకం అమలు చేయకుండా, ప్రాజెక్ట్ లు కట్టకుండా ఈ 14 నెలల వ్యవధిలోనే ఒక లక్ష 40 వేల కోట్ల అప్పు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కెసిఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి చెపుతున్నారని ఆనవాళ్లు ఆంటే రైతు బంధు,రుణమాఫి,24 గంటల కరెంటు, దళితబంధు, బిసి బంధు కళ్యాణ లక్ష్మీ లాంటి పథకాలను ప్రజలకు ఆందించకుండా చేసి రాక్షస ఆనందం పొందుతున్నారని ఆన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో గ్రామ పంచాయతి,ఎంపిటిసి,జెడిపిటిసి,మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరాల శేఖర్, గోలి మహేష్,జోగిని శంకర్,బత్తుల దేవరాజు, కొండ కనకయ్య, మిర్యాల సంతోష్,గజ్జెల రమేష్,సంతోష్ యాదవ్, సయ్యద్ ఉమర్, మంతె సందీప్, రవిచంద్ర, హరిష్, రాకేష్, సాయిక్రిష్ణ, దేవరాజ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# అడ్డగోలు నిబంధనలతో.. పథకాలకు దూరమవుతున్న పేదలు

## బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి



**చిట్యాల, జనవరి 30 (నిఘా న్యూస్):** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న నాలుగు పథకాలలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే 12 వేలు రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎలాంటి షరతులు లేకుండా నిరుపేదలందరికీ ఇవ్వాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలలో భూమి లేని పేదలని ఉపాధి హామీ పథకంలో గత ఆర్థిక సంవత్సరంలో వరుసగా ఇరువై రోజుల పనిదినాలు చేసిన వారినే లబ్ధిదారులుగా గుర్తించడం దారుణమని అన్నారు. ఉపాధి హామీ పథకంలో రోజువారీ కూలీ కేవలం 100 రూపాయలు రావడంతో రోజువారీ కనీస అవసరాలు కూడా సరిపోయే పరిస్థితి లేక పోవడంతో ఇతర కూలీ పనులకు వెళ్లడంతో అనర్హులుగా గుర్తించడం సరైంది కాదన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో లక్షలాది పేదలు ఉన్న ఉపాధి హామీ పథకం అమలు లేకపోవడం వలన లక్షలాది మంది పేదలు ఈ పథకం పొందలేకపోతున్నారని, ఇలాంటి షరతులు పెట్టడం వలన నిజమైన పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, ఎలాంటి షరతులు లేకుండా పేదలందరికి పథకం అమలు చేయాలని ఆమె అన్నారు.

# మళ్లీ ఒకే ఒరలోకి రెండు కత్తులు..?



**కరీంనగర్, జనవరి 30 (నిఘా న్యూస్):** ఉద్యమాల పురిటిగడ్డగా పేరున్న కరీంనగర్లో రాజకీయం నిత్యం రసవత్తరంగా సాగుతూ ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తో పాటు ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి లో కలిసి మూడు పార్టీలు ఇక్కడ తమ ప్రాతినిత్యాన్ని చాటుకుంటున్నాయి. అన్ని పార్టీలోని నాయకులు తమ పార్టీ అభివృద్ధి కోసం కోసం నిత్యం పాటుపడుతూ ఉంటారు. అయితే ఒకప్పుడు కాంగ్రెస్ కు, ఆ తర్వాత బీఆర్ఎస్ కు కంచుకోటగా ఉన్న కరీంనగర్ నియోజకవర్గంలో ఇప్పుడు బిజెపి బాగా వేసేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరి నేతలను ఇతర పార్టీల నుంచి నాయకులను బిజెపి నాయకులు చేర్చుకుంటున్నారు. తాజాగా కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావుతో పాటు కొందరు కార్పొరేటర్లు బిజెపిలోకి చేరారు. అయితే ఆ తర్వాత కూడా ముఖ్యమైన నేతలు కమలం తీర్థం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ లో కీలక నేతగా ఉన్న సునీల్ రావు ఇటీవల బీజేపీ కండువా కప్పుకున్నారు. అయితే ఆయనతో పాటే మరికొందరు నేతలు బిజెపిలోకి వెళ్తారన్న ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఆ పార్టీ కీలక నేత బండి సంజయ్ తన వ్యూహంతో కరీంనగర్లోని ముఖ్యమైన నాయకులను బిజెపిలోకి చేర్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బిజెపిలోకి చేరే నాయకుల్లో ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. అలాగే ప్రస్తుతం బీ ఆర్ఎస్ నగర అధ్యక్షుడిగా ఉన్న చల్లా హరిశంకర్ సైతం ఆయన వెంటే కాషాయం కండువా కప్పుకుంటున్నారని జోరుగా చర్చ సాగుతుంది. అయితే ఇలా బీఆర్ఎస్ లోని నాయకులు బిజెపిలోకి చేరడం వల్ల ఆ తర్వాత జరిగే పరిణామాలు ఏంటి అనే చర్చ ఇప్పటినుంచే సాగుతోంది. సాధారణంగా ఏ పార్టీలోనైనా అగ్రవర్ణాలు కు బీసీ నాయకులకు మధ్య పోరు ఉంటుంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సునీల్ రావు బిజెపిలోకి చేరారు. అయితే ఒకవేళ గంగుల కమలాకర్ తో పాటు మరికొందరు బిజెపిలోకి వెళితే అప్పుడు మళ్లీ సునీల్ రావు, గంగుల కమలాకర్, చల్లా హరిశంకర్ మధ్య పోరు ఉంటుందా..? అని అనుకుంటున్నారు. ఇందులో భాగంగా కొందరు నాయకులు ఒకే ఒరలో రెండు కత్తులు ఇముడుతాయా అన్నది చర్చనీయాంశంగా మారింది. మొన్నటివరకు బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో యాదగిరి సునీల్ రావు, ఆ పార్టీ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ల మధ్య కొన్ని విభేదాలు తలెత్తాయి. సునీల్ రావు ఆ మధ్య విదేశాలకు వెళ్ళినప్పుడు తమకు చార్జి ఇవ్వలేదని చల్లా హరిశంకర్ ప్రెస్ మీట్ పెట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వీరి మధ్య దూరం పెరిగినట్లు సమాచారం. ఆ సమయంలో వీరిని ఒకే ఒరలో రెండు కత్తులు ఉండవు అని అనుకున్నారు. అయితే ఇప్పుడు సునీల్ రావు ఇతర పార్టీలోకి వెళ్లిన తర్వాత వచ్చే ఎన్నికల్లో తమకు మేయర్ పదవి దక్కే అవకాశాలు ఉన్నాయని అనుకుంటున్నట్లు చర్చ సాగుతోంది. మరికొందరు మాత్రం చల్ల హరి శంకర్ సైతం బిజెపిలోకి చేరుతారని అంటున్నారు. ఒకవేళ చల్లా హరిశంకర్ బిజెపిలోకి చేరితే మళ్ళీ పాత ఫోరే ఉంటుందా..? అని అనుకుంటున్నారు ఇప్పుడు కూడా మరోసారి ఒకే ఊరిలో రెండు కత్తులు అని అనుకుంటున్నారు. ఏది ఏమైనా బీఆర్ఎస్ లో ఉన్న పరిస్థితి మళ్ళీ బిజెపిలో ఉంటుందని చర్చించుకుంటున్నారు అయితే భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూడాలి.

# గాంధీకి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ సారయ్య



**వరంగల్, జనవరి 30 (నిఘా న్యూస్):** కాశిబుగ్గ శివాలయం దగ్గర జాతిపిత మహాత్మ గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 21 వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,25.వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, చాగంటి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్, ధూపం సంపత్, జన్ను అరుణ్,జన్ను రవి,బిల్లా శ్రీకాంత్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోరింటల రాజు,కోదాడ అనిల్, కరాటే ప్రభాకర్, జన్ను శ్యామ్,ఎండి అమిన్,ఎండి ఇమ్రాన్, చంద్రమౌళి, వేణు, అంజయ్య,యాదగిరి,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన చేతగాక బిఆర్ఎస్ పై కాంగ్రెస్ నిందలు

## గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం



**ధర్మపురి, జనవరి 30 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం ధర్మారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందనీ,డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో,గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింధని,వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని నమ్మ చెప్పి. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారని,2021 లోనే మా కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క పాల్గొన్నారని,కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి. ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించరని, గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షలకు, పట్టణంలో 75వేలునుంచి2.50 లక్షలకు పెంచారనీ, మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4కేజీల నుంచి 6కేజీలకు పెంచడం జరిగింధన్నారు. గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారనీ, మా కెసిఆర్ ప్రభుత్వంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తూ చెనేతలకు ఉపాధి కల్పించి వారికీ ఆర్థిక సహాయం అందించేవారనీ, ఇప్పుడు ఆడపడుచులకు బతుకమ్మ చీరలు లేవు, చేనేతలకు ఉపాధి కూడా లేదు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో 30 మందికి పైగా చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారనీ .గ్రామ సభలల్లో మీరు ఇచ్చిన హామీల గురించి మిమ్మల్ని ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రకం,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బిఆర్ఎస్ పార్టీపై నిందలు వేస్తున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పుసుకురి జితేందర్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ పాకాల రాజన్న, పార్టీ మండల మాజీ అధ్యక్షులు పెంచాల రాజేశం,ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మిట్ట తిరుపతి,మాజీ ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, పార్టీ మండల అనుబంధ శాఖ అధ్యక్షులు దేవి వంశీకృష్ణ, దేవి నలినీకాంత్, గుజ్జేటి కనకలక్ష్మి, భరత స్వామి, అజ్మీర మల్లేష్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు పాక వెంకటేశం, ఐతే వెంకటస్వామి,ఆవుల శ్రీనివాస్,భూక్య రాజు నాయక్, మిట్ట భరత్, బొడ్డు రామన్న,దేవి రాజారాం, కడారి లాలయ్య, రాచూరి రాజకుమార్, గంధం తిరుపతి, ఆవుల వేణు, అజ్మీర తిరుపతి నాయక్,బొలిశెట్టి సుధాకర్, రాగుల మల్లేశం, పంజాల శ్రీనివాస్, ఎండి అఫ్రోజ్, శ్రీనివాస్,గోళ్ళ సంతోష్,అజ్మీర శ్రీనివాస్ నాయక్,మహిళా నాయకురాలు ఆవుల లత, మార్క సంధ్య, కాంపెల్లి అపర్ణ, మద్రి మమత,ఈర్ల అనిత, రాధా,నెల్లి విజయ, తదితరులు పాల్గొన్నారు.



జనగామలోని ఆర్టీఏ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సుదర్శన్‌కు, జిల్లా కలెక్టర్ ఉత్తమ ఉద్యోగి అవార్డును అందజేశారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఇచ్చే ఉత్తమ ఉద్యోగస్తుల అవార్డుకు ఆయన ఎంపికైనారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ 1989లో గవర్నమెంట్ సర్వీస్‌లో చేరడం జరిగిందని తెలిపారు. ఇదివరలో భువనగిరి యాదాద్రి జిల్లాలో రెండు అవార్డులు, ప్రస్తుతం జనగామ జిల్లాలో ఒక ఉత్తమ ఉద్యోగస్తుడి అవార్డు అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

– జనగామ, జనవరి 30 (నిఘా న్యూస్):

## అఖిలభారత ఒంగోలు జాతి పశు బల ప్రదర్శన

### రెండవ రోజు బండలాగుడు పోటీలను ప్రారంభించిన రావుల



**పెబ్బేరు, జనవరి 30 (నిఘా న్యూస్):** మూడు రోజులపాటు సాగే పెబ్బేరు చౌడేశ్వరి జాతర ఉత్సవాల్లో భాగంగా రైతు సంఘం ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర అఖిలభారత ఒంగోలు జాతి పశు బల ప్రదర్శన బండలాగుడు పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండో రోజు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని చౌడేశ్వరి తల్లి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెబ్బేరు మార్కెట్ యార్డ్ నందు ప్రతి సంవత్సరం లాగే బండలాగుడు పోటీలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రజలకు పశు సంపద ఎంతో ముఖ్యమైనదని మేలు జాతి ఆవులను ఇక్కడ ప్రదర్శించడం హర్షనీయమని అన్నారు. ఈ బల ప్రదర్శన తిలకించడానికి భారీగా జనం తరలి రావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై హరిప్రసాద్ రెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.

## నింబోలి అడ్డాలో ఆక్రమ నిర్మాణం కూల్చివేత



**అంబర్‌పేట, జనవరి 30(నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16లో కొనసాగుతున్న అక్రమ కట్టడాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. గత కొద్ది రోజులుగా సర్కిల్ పరిధిలో జోరుగా సాగుతున్న ఆక్రమ భవన నిర్మాణాలపై నిఘా తెలుగు జాతీయ దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. అదేవిధంగా ఈ ఆక్రమ నిర్మాణాలపై పౌరుల నుండి జిహెచ్ఎంసికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ రవి ప్రసాద్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ లు ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో బుధవారం గోల్నాక శాంతినగర్ లో ఆక్రమ నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు. అదేవిధంగా కాచిగూడ నింబోలి అడ్డాలో జి ప్లస్ టూ పర్మిషన్ తీసుకుని ఏమాత్రం సెట్ బ్యాక్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఐదంతస్తుల భవనాన్ని గురువారం టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చి వేశారు. పోలీసు బందోబస్తు నడుమ ఈ కూల్చివేతలు జరుగుతున్నాయి. ఈ స్పెషల్ మరో వారం రోజులు కొనసాగనున్నట్లు తెలిసింది.

# పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం

- కౌన్సిల్ సమావేశం నుండి బలవంతంగా రామ్ గోపాల్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- జిహెచ్ఎంసి కౌన్సిల్ లో ప్రశ్నించినందుకు అరెస్టుల బహుమానం
- చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత



**చిలుకానగర్, జనవరి 30 (నిఘా న్యూస్):** పాలన చేతగాని ప్రభుత్వం ప్రశ్నించిన తమను దౌర్జన్యంగా అరెస్ట్ చేశారని బిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ఆరోపించారు. జీహెచ్ఎంసీ సమావేశంలో తమ గొంతు నొక్కారని ఆరోపించారు. కౌన్సిల్ సమావేశం నుంచి తమను బలవంతంగా రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం దారుణమన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా, మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి కాంగ్రెస్ గొప్పలు చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలె జీహెచ్ఎంసీ అసమర్థ తీరును ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతోంది. హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తిచేయాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు.

### కంటోన్మెంట్ అభివృద్ధిపై.. మిలిటరీ అధికారులతో..

# ఈటల, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చర్చలు



**సికింద్రాబాద్, జనవరి 30(నిఘా న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మిలిటరీ ఏరియాలో రోడ్డు డివైడర్ సంబంధిత సమస్యలు , కంటోన్మెంట్ బోర్డ్ సమస్యలు, అభివృద్ధి పనులపై కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్ వి నంజుందేశ్వర్ తో బొల్లారంలోని కార్యాలయంలో సమావేశం గురువారం సమావేశమయ్యారు .ఈ సమావేశంలో కంటోన్మెంట్ సర్వీస్ ఛార్జుల విషయం పైన, మౌలిక సదుపాయాల మీద అదేవిధంగా కొన్ని రోడ్డు విస్తరణ పనుల గురించి డిఫెన్స్ లాండ్స్‌కు బదులు ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన 300కోట్లకి సంబంధించి వాటి పనుల గురించి, అదేవిధంగా కొన్ని టెంపుల్స్‌లో ఎంట్రీ ఇవ్వకపోవడం పైన ఆ గుడికి సంబంధించిన విషయాలు పూర్తిస్థాయిలో మాట్లాడడం జరిగింది. అలాగే ఎలవెటెడ్ కారిడార్‌లో బాగంగా మెట్రో పొడిగింపు (జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్ పేట్ వరకు) అలాగే (సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు) జరిగే పనుల పైన చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు నర్మద ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల కబ్జాపై విచారణ

- కబ్జాదారులకు నోటీసులు అందజేత
- పిజిఆర్ఎస్ పిటిషన్లపై విచారణ చేపట్టిన దేవాదాయ శాఖ
- 2017 జీవో ప్రకారం ఆ భూములన్నీ దేవాదాయ శాఖ భూములే



**బిక్కవోలు, జనవరి30 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామానికి చెందిన దేవాలయం భూములు సంబంధించి గత వైసిపి ప్రభుత్వం సర్వే జరిపే వరకు పూర్వం అన్యక్రాంతం జరిగి క్రయవిక్రయాలు జరిగాయి క్రమేపీ అవి దేవాదాయ శాఖ భూములని తెలియకుండా పోయింది. అయితే గత వైకాపా పాలనలో భూ సర్వే పేరుతో సర్వే చేయడంతో ఇటువంటి భూములన్ని బయటకు రావడం జరిగింది. అవి దేవాదాయ శాఖ భూములను తెలిసిన వెంటనే అధికారులు భూములు ఎవరైతే స్వాధీనంలో ఉన్నాయో వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం రాగానే విచారణ చేపట్ట వలసిందిగా ప్రభుత్వం అధికారులను ఆదేశించడంతో గురువారం బిక్కవోలు లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో వీటిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా దేవాదాయ శాఖ అధికారి కే నాగేశ్వరరావు దేవాదాయ శాఖ ల్యాండ్ ప్రొటెక్ట్ ప్రొటెక్షన్ సెల్ డిప్యూటీ తాసిల్దార్ ఎల్ శ్రీనివాస్, సర్వేయర్ ఎల్పిసి అనపర్తి డిప్యూటీ తాసిల్దార్ అనపర్తి దేవాదాయ శాఖ ఎంఈఓ భాస్కర్ ఇన్స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారులు మాట్లాడుతూ 2017 లోనే ఎస్ వి ప్రసాద్, ఆజాద్ కలాం వారు జీవో పాస్ చేశారని ఇటువంటి అన్యాక్రాంతమైన భూములను దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకుంటుందని అధికారులు స్పష్టం చేశారు.

## రేషన్ డీలర్ల క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి



**పటాన్‌చెరు, జరిగిన 30 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి లు ఆవిష్కరించారు. హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రేషన్ డీలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో డీలర్లకు తగు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు,. కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## స్లాటర్ హౌస్‌లో అగ్ని ప్రమాదం



**బోడుప్పల్, జనవరి 30 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధి చెంగిచెర్ల లోని స్లాటర్ హౌస్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్లాటర్ హౌస్ లోని బీఫ్ ను నిల్వ ఉంచే స్టోర్ రూంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి అగ్నిప్రమాదం సంభవించింది. బీఫ్‌కు సంబంధించిన కాంట్రాక్ట్ ముగియడంతో అందుకు సంబంధించిన సామాగ్రిని తొలగించే క్రమంలో అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పి వేశారు.

## లేగ దూడపై చిరుతపులి దాడి...?

### ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించిన రైతులు



**మద్దూర్, జనవరి 30 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలం నిడ్జింత గ్రామ శివారులో ఉన్న ఓ రైతు పొలంలో లేగ దూడపై చిరుత పులి దాడి చేసి చంపేసిందని రైతు తెలిపాడు. వివరాలోనికి వెళితే అదే గ్రామానికి చెందిన రైతు కాశప్ప తన సొంత పొలంలో లేగ దూడను, మిగతా పశువులను, కట్టేసి రాత్రి ఇంటికి వెళ్ళాడు, ఆ రైతు తిరిగి తెల్లారి పొలం దగ్గరికి వచ్చి చూసేసరికి తన లేగ దూడ మృతి చెందడంతో చుట్టుపక్కల రైతులకు గ్రామస్తులకు సమాచారం అందించాడు. ఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. లేగ దూడను చిరుత పులి చంపేసి ఉంటదని రైతు కాశప్ప, చుట్టుపక్కల రైతులు అనుమానిస్తున్నారు. చిరుత పులి సంచరించడంతో రైతులు తమ పొలానికి వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. వెంటనే ఫారెస్ట్ అధికారులు స్పందించి చిరుతపులి జాడను కనిపెట్టాలని రైతులు గ్రామస్తులు కోరారు.

## ముడుపులు కట్టండి...

# ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టండి

### ఆర్ ఎల్ నగర్ ప్రధాన రహదారిపై సెట్ బ్యాక్ లేకుండా భారీ అక్రమ నిర్మాణం



**నాగారం, జనవరి 30 (నిఘా న్యూస్):** నాగారం మునిసిపల్ పరిధిలో ని ఆర్ ఎల్ నగర్ లో 100ఫీట్ల రోడ్డు విస్తరణలో భాగంగా సెట్ బ్యాక్ లేకుండా భారీ అక్రమ నిర్మాణం చేస్తున్న చూసి చూడనట్లుగా వ్యవరిస్తున్న మున్సిపల్ టౌన్ పని అధికారులు. వివరాల్లోకి వెళితే నాగారం మున్సిపల్ పరిధిలోని ఆర్ ఎల్ నగర్‌లో 100ఫీట్ల రోడ్డుకు సెట్ బ్యాక్ లేకుండా భారీ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, అధికారులకు ముడుపులు ముడితే ఎలాగైనా కట్టుకోవచ్చని స్థానికులు ఇచ్చిన సమాచారం. నాగారంలోని రాంపల్లి చౌరస్తా నుంచి ఘట్కేసర్ వరకు రోడ్డు విస్తరణలో భాగంగా 100ఫీట్ల రోడ్డు విస్తరణ చేయడం జరుగుతుంది, అందులో భాగంగ ప్రస్తుతం ఉన్న రోడ్డు మధ్యలో 6, 6ఫీట్లకు రోడ్డు డివైడరు కోసం వదిలేసి రోడ్డు విస్తరణలో అటు 41ఫీట్లు ఇటు అటు 41ఫీట్ల వదిలేసి ఫుట్ పాత్ కు అటు ఆరు ఫీట్లు ఇటు ఆరు ఫీట్లు వదిలేసి నిర్మాణాలు చేసుకోవాలని రోడ్డు విస్తరణ ఉత్తర్వులు ఉన్నాయి. దానికి విరుద్ధంగా ఇలాంటి సెట్ బ్యాక్ లేకుండా, గత పాలకవర్గం, అధికారులు భారీ మొత్తంలో ముడుపులు ముట్టాయని, అనంతరం నిర్మాణం కొనసాగుతుందని ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ప్రధాన రహదారి నుంచి 3 ఫీట్లు వదిలేసి 41 ఫీట్లు ఉండాలి, ఫుట్ పాత్ కు మరో ఆరు ఫీట్లు వదిలేయాలి అక్కడ చూసినట్లయితే అలాంటి వదిలేయడం జరగలేదని తేలింది. ఈ నిర్మాణం పై రోడ్డు విస్తరణ అధికారుల చర్యలు తీసుకుంటారా లేక వదిలేస్తారా అన్న అనుమానం వస్తుంది. ఒకవైపు రోడ్డు విస్తరణ పనులు చురుకుగా కొనసాగుతుంటే, అక్కడ భారీ అక్రమ నిర్మాణం చురుకుగా కొనసాగిస్తున్నారని, ఇలాంటి అక్రమ నిర్మాణాల వలన ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com